ANDHRA JYOTI, Vijayawada Regd. No 375 ఉదయం Telephone: 1343

చందారేట్లు

	పోస్టు ద్వారా	పోస్టు ద్వారా
	రు. న. పై	రు. న. పై
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ప్రింటెడ్ బ్లాకులు
అనలోన్, లైన్ బ్లాకులు
సకాలంలో చేయివ్వగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

120632
File Copy
Dept. of Info. & Public Relations

సంపుటి 5 : : సంచిక 72 | విజయవాడ, సెప్టెంబర్ 12, 1964 శనివారం | 6 పేజీలు : : 8 పైసలు

ఒరిస్సా మంత్రులపై ఆరోపణలను గురించి ప్రాథమిక దర్యాప్తు

కేంద్ర పరిశోధకశాఖ ప్రారంభించినట్టు రాజ్యసభలో శ్రీ నందా ప్రకటన

రాష్ట్రపతికి సమర్పించిన మెమొరాండంలోని అంశాలను వెల్లడించడానికి హోం మంత్రి తిరస్కృతి

కొంతమంది ఒరిస్సా మంత్రులపైన, మాజీ మంత్రులపైన వచ్చిన ఆరోపణలపై కేంద్ర నేర పరిశోధన శాఖ "ప్రాథమిక దర్యాప్తు" ప్రారంభించినదని హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు రాజ్యసభలో చెప్పారు.

ఏ దశలో ఏమి చేయాలన్నది ఈ ప్రాథమిక దర్యాప్తుపై ఆధారపడి వుంటుందని ఆయన అన్నారు.

ఒరిస్సా శాసన సభ్యులు రాష్ట్రపతికి సమర్పించిన మెమొరాండంలో చేసిన ఆరోపణలను గురించి దర్యాప్తు జరపడానికి వెంటనే ఒక కమిషన్‌ను నియమించాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు.

ఆరోపణలకు గురి కాబడిన ఏ వ్యక్తి ఒరిస్సా మంత్రివర్గం పునర్నిర్మించినప్పుడు ముఖ్యమంత్రి కాకుండా ప్రభుత్వం హామీ నివ్వాలని ప్రతిపక్ష సభ్యులు విజ్ఞప్తిచేశారు. అట్టి హామీనిచ్చే స్థితిలో తాను లేనని శ్రీ నందా వారికి సమాధానం చెప్పారు.

ఒరిస్సా మంత్రులపైన, మాజీ మంత్రులపైన వచ్చిన ఆరోపణలనుగురించి తెలుసు కొనడానికి పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ద్వారా ప్రతిపక్ష సభ్యులు యత్నించారు. రాష్ట్రపతికి ఒరిస్సా శాసన సభ్యులు అందజేసిన మెమొరాండంలో ఆరోపణలను వెల్లడించడం ప్రజా శ్రేయస్సు దృష్ట్యా మంచిదికాదని శ్రీ ఎన్. ఎన్. మిశ్రా చెప్పారు.

ఆరోపణలు తెలియజేయడం సముచితం కాదన్న శ్రీ నందా వైఖరితో చైర్మన్ ఏకీభవించారు.

శ్రీ ఎ. డి. మణి ప్రశ్నకు హోం మంత్రి సమాధానమిస్తూ ఆ ఆరోపణలు చాలా విషయాలకు సంబంధించినట్టు అని అన్నారు.

సెరాజుద్దీన్ ఖాతాలో పేర్కొన్న విషయాలను కూడా ఆ ఆరోపణలలో చేర్చారా అని శ్రీ ఎ. డి. మణి ప్రశ్నించగా ఆ విషయాలను కూడా చేర్చి వుండవచ్చునని శ్రీ నందా బదులు చెప్పారు.

కొంత మంది మంత్రులకు వాటితో సంబంధం వున్న దృష్ట్యా ఆరోపణలకు గురియైన వ్యక్తిని ఎవ్వరినీ ఒరిస్సా ముఖ్యమంత్రిగా చేయరాదని రాష్ట్రపతికి సలహా ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించినదా అని శ్రీ మణి అడిగారు.

ఈ ప్రశ్నకు శ్రీ నందా సూటిగా సమాధానం చెప్పకుండా రాష్ట్రపతికి అందజేసిన మెమొరాండంలో పొందుపరచిన ఆరోపణలను గురించి ప్రభుత్వం దర్యాప్తు చేస్తున్నదని అన్నారు.

తాను స్వల్పకాలంలో పదికోట్ల రూపాయలను సంపాదించగలిగానని కొన్ని వారాల క్రితం ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ చేసిన ప్రకటన ప్రభుత్వం దృష్టికి వచ్చినదా అని శ్రీ మణి ప్రశ్నించారు.

ఆ సొమ్ము చట్ట రీత్యాను, నిజాయతీ ద్వారాను సంపాదించినట్టు ప్రభుత్వం భావిస్తున్నదా అని కూడా ఆయన ప్రశ్నించారు.

శ్రీ నందా : మెమొరాండంలో ప్రస్తావించబడిన ఆరోపణలలో అది ఒకటి.

శ్రీ వాజ్‌పాయి : ఉన్నత పదవులలో వున్న వ్యక్తులపై ఆరోపణలను గురించి దర్యాప్తు విషయంలో సంతానం కమిటీ చేసిన సిఫారసులపై మంత్రివర్గంలో "చీలికలు" వచ్చిన ఫలితంగా ఒరిస్సా మంత్రులపై ఆరోపణలను దర్యాప్తుకు కమిషన్‌ను నియమించడం ఔచిత్యం జరుగుతుంది?

శ్రీ నందా : సంతానం కమిటీ సిఫారసులను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆ సిఫారసులపై ఎట్టి నిర్ణయం తీసికొన్నప్పటికీ, ఒరిస్సా మంత్రులపై వచ్చిన ఆరోపణల విషయంలో మా బాధ్యతను మేము నిర్వహిస్తాము. ఆ నిర్ణయాలు దీనికి అంతరాయం కాబోవు. కమిషన్‌ను నియమించడంలో ఎట్టి ఔచిత్యంకాదు. ఆ మెమొరాండం ఇటీవలే మాకు చేరింది. కేంద్ర నేర పరిశోధన శాఖ ప్రాథమిక దర్యాప్తు జరుపుతున్నది.

ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిపై ఆరోపణలు రుజువైనందువల్ల ఒరిస్సా మంత్రులపై ఆరోపణలనుగురించి దర్యాప్తుచేస్తుందా, ఈ విచారణ ముగిసేవరకు ఆరోపణలకు గురికాబడిన వ్యక్తి మంత్రి పదవి స్వీకరించకుండా చూస్తుందా అని శ్రీ దహ్యాభాయి పటేల్ ప్రశ్నించారు.

రాష్ట్రపతిద్వారా ప్రభుత్వానికి చేరిన పత్రాలను అందుకు సంబంధించిన ఉద్యోగులను పంపడం జరిగిందని, అంతే గాకుండా కేంద్ర నేర పరిశోధనశాఖ ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించినదని, ఈ విషయాన్ని ఎట్టి ఔచిత్యం లేకుండా పరిశీలించబోతున్నామని శ్రీ నందా సమాధాన మిచ్చారు.

మంత్రులకు సంబంధం గల కొన్ని ఆరోపణలను గురించి దర్యాప్తు జరపడానికి వెళ్ళిన కేంద్ర నేర పరిశోధనశాఖోద్యోగికి పదవీవిరమణ చేయనున్న ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్ మిత్రా ఒకసారి తెలిపిన విషయం వాస్తవమేనా అని శ్రీ బిరేన్ మిత్రా ప్రశ్నించారు.

ప్రాథమిక దర్యాప్తు జరుగుతున్నదని, ఈ దర్యాప్తుకు సంబంధించినంత వరకు ఇప్పటి వరకు అట్టి సంఘటన జరిగినట్టు తాను భావించడం లేదని ఆయన అన్నారు.

ఒక వార్త పత్రికపై శ్రీ బిజూపట్నాయక్ పరువునష్టం దావా వేయడం దర్యాప్తు సంఘాన్ని నియమించడానికి ఆటంకం కాబోదని న్యాయశాఖ మంత్రి సలహాఇచ్చిన మాట వాస్తవమేనా అని శ్రీ లోకనాథమిశ్రా ప్రశ్నించారు.

తమకు అందిన సలహాను అనుసరించి తాము వ్యవహరిస్తున్నామని, ఈ ఆరోపణలపై ప్రత్యేక సంస్థను నియమించే విషయమై నిర్ణయించే దశ ఇంకా రాలేదని శ్రీ నందా బదులు చెప్పారు.

కళింగ పరిశ్రమలు, ఒరిస్సా ఏజెంట్లు, ఒరిస్సా ప్రభుత్వం సంబంధించిన వ్యవహారాలను పరిశీలించవలసిందిగా ఇండియా ఆడిటర్ జనరల్ నియమించిన బృందం వారు తమ అధికారాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా ఈ వ్యవహారంలో ఒరిస్సా ఏజంట్లు 57 లక్షల రూపాయలు లాభాన్ని ఆర్జించినట్టు పేర్కొన్న విషయం వాస్తవమేనా అని శ్రీ ముల్కా గోవిందరెడ్డి ప్రశ్నించారు.

దర్యాప్తులో ఆ విషయం వెల్లడికాగలదని శ్రీ నందా బదులుచెప్పారు.

ఎన్ని ఆరోపణలు వచ్చినదీ, ఏయే మంత్రులపై వచ్చినది తెలియజేయవలసిందిగా శ్రీ గైక్వాడ్ కోరారు.

(మిగతా 2 వ పేజీలో)

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్

మాస్కో పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11— ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ సోవియెట్‌యూనియన్‌లో రెండు రోజులపాటు పర్యటన జరిపే నిమిత్తం నేడు ఇక్కడి నుంచి ఎయిర్ ఇండియా బోయింగ్ విమానంలో బయలుదేరి మాస్కో వెళ్ళారు.

ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ బర్లెందును సందర్శించి, లండన్‌లో రెండు రోజులు గడపిన పిమ్మట సెప్టెంబర్ 27 వ తేదీన తిరిగి న్యూఢిల్లీ వస్తారు.

పాలం విమానాశ్రయంలో రాష్ట్రపతికి ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి, హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, ఇతర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, దౌత్య ప్రతినిధులు, ఉన్నతాధికారులు వీడ్కోలు చెప్పారు.

డాక్టర్ రాధాకృష్ణన్ వెంట మంత్రిణి శ్రీలక్ష్మీమీనన్, ప్రెసిడెంట్ కార్యదర్శి శ్రీఎన్. దత్తు కూడా వున్నారు.

బర్మానుంచి వలస వచ్చిన భారతీయులలో ఇంతవరకు 1500 మందికి లాభదాయకమైన వృత్తులను కల్పించినట్టు మద్రాసు వార్త

కేంద్ర మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

లోకసభలో శ్రీ ఎన్. సి. ఛటర్జీ ప్రతిపాదన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11—

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎన్. సి. ఛటర్జీ నేడు కేంద్ర మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు. దేశంలో సామాన్య మానవుని దుస్థితికి కారణం మంత్రివర్గమేనని ఆయన ఆరోపించారు.

శ్రీ ఛటర్జీ లోకసభలో మాట్లాడుతూ, ప్రభుత్వం పెక్కు రంగాలలో విఫలమైనదని పేర్కొన్నారు.

సాంఘిక, రాజకీయ, ఆర్థిక, తదితర రంగాలలో నెలకొని వున్న సంక్షోభం దృష్ట్యా, సామాన్య పౌరుని దుస్థితి దృష్ట్యా ఈ తీర్మానాన్ని తాము ప్రతిపాదించవలసి వచ్చినదని ఆయన అన్నారు.

స్వతంత్ర పార్టీ మినహా మిగిలిన ప్రతిపక్షాలన్నీ కలసి తీర్మానాన్ని బలపరిచాయి.

ఆహార పరిస్థితిపై నిన్నటితో ముగిసిన చర్చ ఫలితం పట్ల ప్రభుత్వం సంతృప్తి చెందరాదని ఆయన హెచ్చరించారు.

కాంగ్రెస్ పార్టీకి సభలో స్టీమ్ రోలర్ అంతటి మెజారిటీ వుండడంవల్ల ప్రభుత్వ ఆహార విధానానికి ఆమోదముద్రను వేయడం సులభమైనదని ఆయన అన్నారు.

గోధుమ, బియ్యం వగైరా ధాన్యాలకు ధరలను నిర్ణయించే పద్ధతిని విడనాడాలని ఢిల్లీ ఆహార ధాన్యాల లోక వర్తకుల సంయుక్త సంఘం నిన్న నిర్ణయించినదని, పార్లమెంటులో ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిపట్ల పెద్ద వ్యాపార స్తులు అభిప్రాయం ఎలా వున్నదో వివరించడానికి ఈ ఒక్క సంఘటన చాలునని ఆయన చెప్పారు.

పరిపాలన నిర్వహణలో ప్రభుత్వం అసమర్థతవల్ల ప్రజల స్థితి దుర్భరమవుతున్నదని ఆయన పేర్కొన్నారు.

బ్లాక్ మార్కెట్‌దారులు, అక్రమ నిల్వదారులు, పెట్టుబడిదారులు పాలకవర్గం నిధులకు తరచుగా విరాళాలను యిస్తున్నందువల్ల పూర్తి స్వేచ్ఛ పొందుతున్నారని, తద్వారా పేద ప్రజల ఇక్కట్లకు కారకులవుతున్నారని ఆయన చెప్పారు. ఈ సందర్భంలో కమ్యూనిస్టు సభ్యులు ఒకరు నిగ్గుసిగ్గు అరిచారు. పెద్ద పెట్టుబడిదారులలో పెక్కుమంది పార్టీ నాయకులు కూడా అవుతున్నారని శ్రీ ఛటర్జీ విమర్శించారు.

దేశమంతటా అవినీతి నెలకొని వున్నదని, ఆ సమస్యను పరిష్కరించడానికి శ్రీ నందా ప్రయత్నిస్తున్నప్పటికి ఆయన నెలకొల్పిన సదాచార సమితిని కాంగ్రెస్ ప్రభుత్వమే గుర్తించకపోవడం "అతి ముఖ్యమైన" విషయమని శ్రీ ఛటర్జీ చెప్పారు.

దాస్ కమిషన్ నివేదిక ఫలితంగా పంజాబ్‌లో వెల్లడైన అవినీతి దేశంలోని పలు ప్రాంతాలలో కూడా వున్నదని ఆయన అన్నారు.

కేరళ ముఖ్యమంత్రిపై వచ్చిన అవినీతి ఆరోపణల విషయంతో దర్యాప్తు నిర్వహించడానికి ప్రభుత్వం వ్యతిరేకించిందని, దర్యాప్తు జరిగినట్లయితే పంజాబ్, కేరళ వ్యవహారాల వంటివి చాలా బయటపడేవని ఆయన అన్నారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ పాకిస్తాన్ యాత్రను గురించి ఆయన ప్రస్తావిస్తూ, ఇండియా లొంగిపోవడానికి మార్గాన్ని సుగమం చేసినిరావలసిందిగా ప్రభుత్వం శ్రీ జయప్రకాశ్‌ను దీవించి పంపినదని చెప్పారు.

తాను జయప్రకాశ్‌కు ఎలాంటి మద్దతునిగాని, ఆశీర్వాదాన్నికాని యివ్వలేదని ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి స్పష్టంగా హామీ నివ్వాలని ఆయన కోరారు.

జయప్రకాశ్ నారాయణగాని, లేదా పేక్ అబ్దుల్లాగాని లేదా వల్లిమ రాజ్యాలుకాని ఎన్ని కుట్రలు చేసినప్పటికి కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమని భారత ప్రభుత్వం విస్పష్టంగా సభవారికి హామీ యివ్వాలని కూడా ఆయన కోరారు.

ప్రభుత్వం తన స్వప్రయోజనాల కోసం కృత్రిమమైన అత్యయిక పరిస్థితిని అమలు జరుపుతున్నదని ఆయన ఆరోపించారు.

బంగారు ఆభరణాల వివరాల ప్రకటన

కొన్ని మినహాయింపులను సూచిస్తూ పార్లమెంటుకు సెలెక్ట్ కమిటి నివేదిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11—

25 వేల రూపాయలకు మించని విలువగల బంగారపు ఆభరణాలు గల వ్యక్తులు, 50 వేల రూపాయలకు మించని విలువగల ఆభరణాలు గల కుటుంబాలు తమ దగ్గరి వస్తువుల వివరాలను ప్రభుత్వానికి తెలియజేయనవసరం లేదు.

వివాదాస్పదమైన 1963 బంగారపు కంట్రోలు బిల్లులో జాయింట్ సెలెక్ట్ కమిటి ఈ మేరకు మార్పును తీసికొని వచ్చింది.

కమిటి నివేదికను నేడు లోకసభకు సమర్పించారు.

వ్యక్తి లేదా వ్యక్తులు స్వాధీనంలో వున్న బంగారపు ఆభరణాల వివరాలను ఏ క్షణంలోనైనా కోరడానికి బంగారపు కంట్రోలు బిల్లు కేంద్ర ప్రభుత్వానికి అధికారమిస్తున్నది.

కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్ష పదవి

ఏకగ్రీవంగా శ్రీ కోటేశ్వరరావు ఎన్నిక

గుంటూరు జిల్లాకు శ్రీ మేడూరి నాగేశ్వరావు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) బందరు, సెప్టెంబర్ 11—

కృష్ణా జిల్లా పరిషత్ అధ్యక్షునిగా శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా శ్రీ మండలి వెంకటకృష్ణారావు నేడిక్కడ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

గుంటూరు జిల్లా పరిషత్తు చరిత్రలో మొదటిసారిగా పరిషత్ అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా శ్రీ మేడూరి నాగేశ్వరరావు ఎన్నికైనారు.

ఈ ఎన్నికలు నేడు జరిగినవి. వీరంతా కాంగ్రెస్ అభ్యర్థులే.

కృష్ణా జిల్లా పరిషద్ అధ్యక్ష పదవి ఎన్నిక

మండవల్లి సమితి అధ్యక్షులైన శ్రీ కోటేశ్వరరావు పేరును కృష్ణా జిల్లా పరిషత్ అధ్యక్ష పదవికి శ్రీ ఎన్నెమి వెంకటేశ్వరరావు ప్రతిపాదించగా శ్రీ గాలేటి వెంకటేశ్వర్లు బలపరిచారు.

ఎవరూ పోటీ లేకపోవడంతో శ్రీ కోటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయినట్టు ప్రకటించారు.

ఉపాధ్యక్ష పదవికి శ్రీ కృష్ణారావు పేరును శ్రీ బూరగడ్డ నిరంజనరావు ప్రతిపాదించగా శ్రీ మాగంటి అంకిరెడ్డు బలపరచారు, ఎన్నిక కూడా ఏకగ్రీవంగా జరిగింది.

ఈ ఎన్నికలు జిల్లా కలెక్టర్ శ్రీ అలీఖాన్ సమక్షంలో జరిగాయి.

కో ఆప్టెడ్ సభ్యులు

అంతకుముందు ఈ క్రిందివారిని కో ఆప్ట్ చేసికొన్నారు. మండలి వెంకట కృష్ణారావు, కొల్లివర సూరయ్య, కృష్ణమూర్తిదాసు, జి. రాఘవులు, సూర్యదేవర అన్నపూర్ణమ్మ, ముసునూరి కస్తూరమ్మ.

గుంటూరు జిల్లా పరిషత్తు

గుంటూరు, సెప్టెంబర్ 11— గుంటూరు జిల్లా పరిషత్తు చరిత్రలో మొట్ట మొదటిసారిగా

(మిగతా 4 వ పేజీలో)

ఇండియాలోని సైబీరియా హైకమిషనర్‌గా నియమితులైన శ్రీ అడెడోకున్ హాస్టిప్ ఈ నెల ఎనిమిదవ తేదీన రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు తన నియామక పత్రాలను సమర్పించి నప్పటి ఫొటో

ఇండియాకు రష్యా రక్షణ పరికరాలు

పరపతి సౌకర్యంపై సరఫరాకు ఉద్దేశించిన ఒప్పందంపై మాస్కోలో సంతకాలు

మాస్కో, సెప్టెంబర్ 11—

పరపతి సౌకర్యంపై సోవియెట్ రక్షణ పరికరాలను ఇండియాకు సరఫరా చేయడానికి ఉద్దేశించిన ఒప్పందంపై నేడిక్కడ సంతకాలు జరిగినట్టు భారత రాయబార కార్యాలయం ప్రకటించింది.

శ్రీ హెచ్. సి. సరిన్ నాయకత్వం కింద రష్యా వెళ్ళిన భారతీయ ప్రతినిధి వర్గానికి సోవియెట్ అధికారులకు మధ్య జరిగిన చర్చల ఫలితంగాను, ఆ తర్వాత ఇండియా రక్షణమంత్రి శ్రీ చవాన్ సోవియెట్ ప్రధాని కృశ్చెవ్‌తో సహా రష్యన్ నాయకులతో జరిపిన సంప్రతింపుల ఫలితంగాను ఈ ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందం వివరాలు ఇంకా తెలియలేదు.

అయితే ఒప్పందం పట్ల ఉభయపక్షాలు పూర్తిగా సంతృప్తి చెందినట్టు తెలియవచ్చింది

భారతీయ ప్రతినిధివర్గం రష్యాలో జరిపిన చర్చలలో ముఖ్యమైనది ఇండియాలో మిగ్ విమానాల ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన అంశం.

ఈ ఒప్పందంవల్ల ఈ ఫ్యాక్టరీ నిర్మాణం త్వరితంగా పూర్తి కాగలదని భావించబడుతున్నది.

ఒప్పందంపై ఇండియా తరఫున శ్రీ సరిన్, రష్యా తరఫున శ్రీ నికొలోలిచ్‌లు సంతకాలు చేశారు.

రోడ్డు రవాణా సంస్థ సిబ్బంది సమ్మె నివారణకు చర్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

హైదరాబాద్, సెప్టెంబర్ 11— రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులు తలపెట్టిన సమ్మెను నివారించడానికి దేశరక్షణ నిబంధనలను అమలు జరుపుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది.

రోడ్డు రవాణా సంస్థ సర్వీసులు ప్రజా జీవనానికి అత్యవసరమని ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నందువల్ల ఈ సంస్థలోని పదవులకు దేశరక్షణ నిబంధనలలో 128 వ సూత్రం వర్తింప చేయాలని నిశ్చయించినట్టు నేడు అసాధారణ గెజెట్‌లో ప్రకటించబడింది.

రోడ్డు రవాణా సంస్థ సిబ్బంది సమ్మె బెదిరింపుల దృష్ట్యా, సమ్మె కాలంలో కార్పొరేషన్ నిర్వహిస్తున్న రూట్లలో ప్రయివేటు బస్సు ఆపరేటర్లకు తాత్కాలికంగా పర్మిట్లు ఇవ్వడం జరుగగలదని కూడా మరొక ప్రకటనలో ప్రభుత్వం తెలియజేసింది.

పాలస్తీనా విమోచన

సైనిక ప్రతిపాదనలకు అరబ్ శిఖరాగ్ర సభ సమ్మతి

అట్లాంటియా, సెప్టెంబర్ 11— పాలస్తీనా విమోచనకు సంబంధించిన సైనిక పరిపాలన ప్రతిపాదనలను నిన్న రాత్రి ఇక్కడ జరిగిన అరబ్ రాజ్యాల శిఖరాగ్ర సభలో ఏకగ్రీవంగా ఆమోదించినట్టు అధికార పూర్వకంగా ప్రకటించారు.

ఈ ప్రతిపాదనలను అమలుపరచడానికి కావలసిన నిధులను కూడా కేటాయించినట్టు శిఖరాగ్రసభ ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఈజిప్టు, ఇరాక్, సౌదీ అరేబియా, కువైట్‌లు ఈవరకే తమ విరాళాలను ప్రకటించినవని ఆయన అన్నారు.

కొత్త రైల్వే మండలాల ఏర్పాటు

లోకసభలో శ్రీ పాటిల్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11— కొత్త రైల్వే మండలాలను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం ప్రాంతీయ, లేదా భాషా విషయాలను దృష్టిలో పెట్టుకొనడం లేదని రైల్వేశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు లోకసభలో చెప్పారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్ మాస్కో ఆగమనం

విమానాశ్రయంవద్ద ప్రధాని కృశ్చెవ్, మికోయాన్ ప్రభృతులచే ఘన స్వాగతం

మాస్కో, సెప్టెంబర్ 11—

సోవియట్ రష్యాలో రెండు రోజుల అధికార పర్యటన నిమిత్తం భారత రాష్ట్రపతి నేడిక్కడకు వచ్చినపుడు షెరెమెటియోవో విమానాశ్రయం వద్ద ఆయనకు ప్రధాని కృశ్చెవ్, ప్రెసిడెంట్ మికోయాన్ ప్రభృతులు ఘన స్వాగతం ఇచ్చారు.

చలిగాలి బాగా వీస్తున్నప్పటికి వేలాది మాస్కో పౌరులు భారత రాష్ట్రపతికి అభినందనలు తెలపడానికి విమానాశ్రయానికి వచ్చారు. భారత, రష్యన్ జాతీయ పతాకాలను చేతపట్టుకొని పూపుతూ భారత రాష్ట్రపతిని వారు అభినందించారు.

డాక్టర్ రాధాకృష్ణన్‌కు సోవియెట్ సైనిక దళం వారు గౌరవ వందనం సమర్పించారు.

రష్యన్ బాలలు పువ్వుగుచ్చాలు భారత రాష్ట్రపతికి బహూకరించారు.

"హిందీ రూసీ భాయ్ భాయ్" అని మాస్కో పౌరుల నినాదాలు చేశారు.

మికోయాన్ ప్రసంగం

భారత రాష్ట్రపతికి సోవియెట్ ప్రసిడెంట్

(మిగతా 4 వ పేజీలో)

లోకంతీరు

1964 సెప్టెంబర్ 12 శనివారం
శ్రీ క్రోధినామ సంవత్సర
భాద్రపద శుద్ధ షష్ఠి
షష్ఠి : ప॥ 11_15
అనూరాధ : తె॥ 4_26
వర్జ్యం: ఉ॥ 6_11 నుంచి 7_54 వరకు

1964 సెప్టెంబర్ 13 ఆదివారం
శ్రీ క్రోధినామ సంవత్సర
భాద్రపద శుద్ధ సప్తమి
సప్తమి : ప॥ 1_36
జ్యేష్ఠ : పూర్తి
వర్జ్యం : ప॥ 10_47 నుంచి 12_35 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ఇండో - సోవియెట్ సంబంధాలు

ఇండియా, రష్యాల మధ్య అభిప్రాయ భేదాలు లేక పోలేదు. వాటి ఆర్థిక వ్యవస్థలు భిన్నమైనవి; వాటి రాజకీయ, సాంఘిక వ్యవస్థలు కూడా భిన్నమైనవి; ప్రపంచ రాజకీయాలలో కొన్ని ప్రత్యేక సమస్యలపై వాటి దృక్పథాలు, విధానాలు భిన్నమైనవి.

అయినా, వాటిమధ్య సంబంధ బాంధవ్యాలు దినదినాభివృద్ధి పొందుతున్నాయి. వాటి మైత్రి గాఢ మవుతున్నది. శాంతియుత సహజీవన ప్రాతిపదికను ఉభయ దేశాలు గుర్తించడమే దీనికి కారణం. ఆంతరంగిక, వైదేశిక విధానా లెట్టివైనా అవి పరస్పర స్నేహ, సహకారాలకు అడ్డు రానవసరం లేదని గుర్తించడమే దీనికి కారణం.

ఉభయ దేశాల సంబంధాలను మరింత దృఢపరచే ఉద్దేశంతోనే మన రాష్ట్రపతి రాధాకృష్ణన్ సోవియెట్ యూనియన్‌లో ప్రస్తుతం పర్యటిస్తున్నారు ఆయనకు సోవియెట్ నాయకులు అపరిచితులు కారు; మాస్కో కొత్త ప్రదేశం కాదు. స్టాలిన్ కాలంలో ఆయన కొంతకాలం మాస్కోలో రాయబారిగా పని చేశారు. ఆ తరువాత కూడా కొన్నిసార్లు మాస్కో వెళ్ళి రావడం జరిగింది. సోవియెట్ యూనియన్ పట్ల మన సౌహార్దానికి చిహ్నప్రాయంగానే ఆయన ఈ పర్యటనను సంకల్పించారు.

స్టాలిన్ కాలంలో సంగతి ఏమైనా, ఆ తరువాత రష్యాలో క్రుశ్చెవ్ నాయకత్వం వచ్చినప్పటినుంచి ఉభయ దేశాల సంబంధాలు క్రమక్రమాభివృద్ధి పొందుతున్నాయి. ఇండియా ఆర్థికాభివృద్ధికి రష్యా ఎంతో సహాయం చేసింది; ఇంకా చేస్తున్నది. చైనా దురాక్రమణ వంటి పెద్ద సంఘటనకు కూడా ఉభయ దేశాల సంబంధాలు తట్టుకొని నిలబడ గలిగాయి. ఆ సమయంలో రష్యా చైనాను సమర్థిస్తుందని, ఇండియా అలీన విధానాన్ని విడనాడి అమెరికన్ కూటంలో చేరక తప్పదని భావించిన వారికి ఇది ఆశాభంగం కలిగించింది. చైనా దురాక్రమణ చర్యను రష్యా ఆ సమయంలో బహిరంగంగా కాకపోయినా, తీవ్రంగానే నిరసించింది. ఇండియాకు ఆర్థిక సహాయాన్ని కొనసాగించింది. రక్షణ సామగ్రి సహాయాన్ని కూడా వాగ్దానం చేసింది. రష్యా, చైనాల మధ్య సంబంధాలు చెడిపోవడానికి ఇది ఒక ముఖ్య కారణమనడంలో సందేహం లేదు.

రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ సోవియెట్ పర్యటన ముగుస్తున్న సమయంలో రాష్ట్రపతి పర్యటన ప్రారంభమైంది. ఇండియా ఆర్థికాభివృద్ధికి, స్వాతంత్ర్య రక్షణకు ఇకముందు కూడా సహాయం సాగించగలమని ప్రధాని క్రుశ్చెవ్ శ్రీ చవాన్‌కు వాగ్దాన మివ్వడం ఎంతైనా అభినందనీయం. బహుశా మన అలీన విధానాన్ని కొన్ని అలీన దేశాలకంటె మిన్నగా, సానుభూతితో అర్థం చేసుకొంటున్నవి అమెరికా, రష్యాలేనేమో!

ఘోర హత్య

శ్రీ సన్యాల్ హత్య విభ్రాంతిని, విషాదాన్ని కలిగిస్తున్నది. సొలిసిటర్ జనరల్‌గా ఆయన భారత ప్రజా జీవితంలో ప్రముఖ వ్యక్తి కావడంవల్లనే కాదు; ఆయన నివసిస్తున్నది ప్రధానమంత్రి గృహానికి రెండు వందల గజాల దూరంలో! లోక సభ స్పీకరు ఇంటి ప్రక్కన! కొందరు మంత్రులు, ఇతర ఉన్నతాధికారులు నివసిస్తున్న ప్రధానమైన వీథిలో!

భారత రాజధానిలోని ఇతర వీథులలోకంటె ఎక్కువ బందోబస్తు ఏర్పాట్లుగల వీథిలో, అర్ధరాత్రివేళ హంతకులు ఎవరికంట పడకుండా శ్రీ సన్యాల్ ఇంటిలో ప్రవేశించడం, ఆయనను గొంతు నులిమి హత్యచేసి, ఎవరికంట పడకుండా తప్పించుకొని పోవడం అసాధారణమైన సంఘటనే.

ఆయన ఉద్యోగ స్వభావాన్ని బట్టి, విధి నిర్వహణలో కొందరి ప్రయోజనాలకు హానికరమైన విధంగా ఆయన ప్రవర్తించవలసి రావడం సహజమే. బహుశా, అందుచేతనే ఇది రాజకీయ కారణాలను పురస్కరించుకొని చేసిన హత్య అని పార్లమెంటులో ఆరోపణ రావడం జరిగింది. కాని, ఇది డబ్బు దొంగిలించడానికి వచ్చిన ముష్కరుల దుశ్చర్యగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేయిస్తున్నట్టు హోం మంత్రి శ్రీ నందా ప్రకటించారు. దర్యాప్తు పూర్తి అయిన తరువాతగాని హత్యా కారణం వెల్లడికాదు.

ఏదేమైనా, శ్రీ సన్యాల్ హత్య అతిఘోరంగా, ఆశ్చర్యకరంగా జరిగిందనడంలో సందేహంలేదు. స్పీకర్ శ్రీ హుకుంసింగ్ హెచ్చరించినట్టు, ప్రధాని గృహానికి ఇంత సమీపంలో ఇంత దారుణ హత్య జరగడంవల్ల, అధికారులకై మరింత అప్రమత్తంగా మెలగడం, మరింత కట్టుదిట్టంగా భద్రతకు ఏర్పాట్లు చేయడం అవసరమవుతున్నది.

శ్రీ పి. వి. జి. రాజు ఆరోగ్యం

బాగా కోలుకుంటున్నట్టు వార్త

చండీఘర్, సెప్టెంబర్ 11— ఇక్కడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ పి.వి.జి. రాజు తిరిగి మాట్లాడగలుగుతున్నారు. ఆయన ఇప్పుడు చిన్న చిన్న వాక్యాలను వ్రాయగల్గుతున్నారు. శ్రీ రాజు స్వల్పంగా మాట్లాడుతున్నారని కూడా చిన్న ఇక్కడ వెలువడిన వైద్య ప్రకటన తెలుపుతున్నది.

శ్రీ పి. వి. జి. రాజుకు కారుప్రమాదంలో తలపైన బలమయిన గాయాలు తగిలినందువల్ల ఆయనను ఇక్కడి ప్రభుత్వ పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌లో గత మే నెలలో చికిత్స నిమిత్తం చేర్చారు.

సెప్టెంబర్ తొమ్మిదవ తేదీనుంచి కొత్త పద్ధతి అమలులోకి వచ్చిన దృష్ట్యా బొంబాయి నుంచి కలకత్తా, మద్రాసు, హైదరాబాద్, కొలంబోలకు పరకుల, వార్తాపత్రికల పార్శిళ్ళను ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్‌వారు స్వీకరించబోరని బొంబాయి వార్త.

నెహ్రూ స్మారక నిధి విరాళాలపై రాబడిపన్ను మినహాయింపు-లోకసభలో బిల్లు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11— జవహర్‌లాల్ నెహ్రూ స్మారక నిధికిచ్చే విరాళాలపై ఇన్‌కమ్‌టాక్స్‌లో రిబేట్ ఇవ్వడానికి ఉద్దేశించిన ఒక బిల్లును నిన్న లోకసభలో ప్రతిపాదించారు.

ప్రత్యక్ష పన్నుల చట్టాన్ని సవరించడానికి ఉద్దేశించిన ఈ బిల్లులో నెహ్రూ స్మారక నిధికిఇచ్చే విరాళాలవిషయంలో ఎట్టి పరిమితులను విధించలేదు. ఈ నిధికి ఎంత సొమ్ము విరాళంగా ఇచ్చినా అ మొత్తానికి ఇన్‌కమ్‌టాక్స్ రిబేట్‌కు అర్హత వుంటుంది.

గృహ నిర్మాణాల లేదా వస్తువుల సరఫాలకు సంబంధించి, 50 వేల రూపాయల మొత్తానికి మించిన కంట్రాక్టులుచేసేవ్యక్తులు అట్టి కంట్రాక్టులకు సంబంధించిన సమాచారాన్ని ఆ కంట్రాక్టు చేసిన ఒకమాసంరోజుల లోపుగా ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్‌కు తెలియజేయవలసి వుంటుంది. అలా సమాచారం తెలియజేయని వ్యక్తులకు ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్ జుల్మానా విధించవచ్చు. ఆ జుల్మానా రోజుకు 50 రూపాయాలను మించరాదు. అయితే ఇది మొత్తం కంట్రాక్టు విలువలో నూటికి 25 వంతులుమాత్రమే వుండాలి.

కంట్రాక్టుదారులు అందజేయవలసిన వివరాలను ప్రత్యక్ష పన్నుల సెంట్రల్ బోర్డువారి నుంచి పొందవచ్చు.

1961 ఇన్‌కమ్‌టాక్స్‌చట్టాన్ని,1953 ఎస్టేట్ డ్యూటీ అక్టు, 1957 వ్యయంపై పన్ను విధించే చట్టాన్ని సవరించడానికి కూడా ఈ బిల్లులో అవకాశాలు కల్పించారు.

వ్యవసాయ భూములు మినహా ఏ రకం ఆస్తిపై యాజమాన్యాన్ని అయినా 50 వేల రూపాయలకు మించిన మరొకరికి బదిలీ చేయడానికి, రిడ్రెస్సల్ చేయడానికి ముందు ఆ వ్యక్తి ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్ నుంచి తాను ఇన్‌కమ్‌టాక్స్‌ను పూర్తిగా చెల్లించినట్టు ఒక సర్టిఫికెట్‌ను పొందివుండాలి.

మద్రాసులో ఆంధ్రప్రదేశ్ బియ్యం

సన్నరకాలు కంట్రోలు ధరలకు లభించడంలేదని వార్త

మద్రాసు, సెప్టెంబర్ 11 — ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఈ క్రింది బియ్యం రకాలు గతమాసంలో నిర్ణయించిన గరిష్ఠ ధరలకు లభించడంలేదని మద్రాసు ప్రభుత్వం నిన్న నొక్క ప్రకటనలో తెలియజేసింది.

ఇవి : 1 బంగారుతీగలు, 2, జి ఇ ఎ-25 (నెల్లూరు) మొలకొలుకులు(నెల్లూరు సన్నాలు).

ఒరిస్సా మంత్రులపై ఆరోపణలు

(1వ పేజీ తరువాయి)

ఆ ఆరోపణల సంఖ్యను తెలుసుకొనడం వల్ల సభ్యునికి ఎట్టిలాభం చేకూడుతుందో తనకు తెలియడంలేదని శ్రీ నందా అన్నారు.

ఈ ఆరోపణలకు సంబంధం వున్న వ్యక్తి కొత్త ప్రభుత్వానికి నాయకుడుగా వుండడానికి కేంద్రప్రభుత్వం అంగీకరిస్తుందా అని శ్రీ తారిఖ్ అడిగిన ప్రశ్నకు శ్రీ నందా జవాబు చెప్పలేదు.

ఆరోపణలకు సమాధానాలు వచ్చినపుడు వాటిని సభకు సమర్పించాలని శ్రీ అబ్దుల్ ఘనీ చేసిన సూచనను హోంమంత్రి తిరస్కరించారు. దర్యాప్తుకు అటంకం కాగల చర్యలను తాము చేయజాలమని మంత్రి చెప్పారు.

ప్రజాశ్రేయస్సు అన్న ముసుగులో ఆరోపణలను వెల్లడించడానికి ప్రభుత్వం తిరస్కరిస్తున్నదని శ్రీ వాజ్‌పాయ్ పాయింట్ అప్ ఆర్డర్ లేవదీశారు.

ఈ ఆరోపణలను గురించి గౌరవనీయుడైన సభ్యునికి తెలుసునని నందా చెబుతూ ఇలా అన్నారు :

"ఈ విషయాలను గురించి ఎలా దర్యాప్తు జరపాలన్నది ప్రధాన సమస్య. ఆరోపణలు వచ్చాయి. వాటిలో కొన్ని నిజం కావచ్చు. కొన్ని అతిశయోక్తులు కావచ్చు. అబద్ధాలు కావచ్చు. అందువల్ల ఈ దర్యాప్తు ముగిసి నిజా నిజాలు తెలిసేవరకూ, ఏవ్యక్తిపై ఎట్టి ఆరోపణలు వచ్చినదీ వెల్లడించడం సముచితం కాదు. దీనివల్ల ప్రజాజీవితం కలుషితం కాగలదు"

పత్రికలకు, ప్రజలకు లభించిన సమాచారాన్ని సభ వారికి తెలియకుండా ఎందుకు అరికట్టాలి! అని శ్రీ వాజ్‌పాయ్ ప్రశ్నించారు.

డాక్టర్ జాకీర్ హుస్సేన్: మీరు కోరిన సమాచారం మీకు తెలిసింది. ప్రజాశ్రేయస్సు దృష్ట్యా వెల్లడించారన్న సమాచారాన్ని ప్రభుత్వం తెలియజేయడంలేదు.

శ్రీ వాజ్‌పాయ్: ఈ ఆరోపణలలో ప్రభుత్వం ఒక పార్టీ కాదు కాబట్టి వాటిని వెల్లడించడంలో ఎట్టి చిక్కులు వుండరాదు.

దోషులుగా ఋజువైన మంత్రులు తమ పదవులను కొనసాగించడానికిగాని కొంతకాలం తర్వాత రాష్ట్ర మంత్రివర్గం లేదా కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా నియమించబడడానికిగాని అనుమతించబోమని ప్రభుత్వం హామీ నివ్వాలని శ్రీ ఎస్. ఎస్. మారిస్వామి కోరారు.

అలా హామీ నివ్వజాలమని శ్రీ నందా బదులు చెప్పారు.

కేరళ మంత్రివర్గం రాజీనామాలు గవర్నర్ ఆమోదం

త్రివేంద్రం, సెప్టెంబర్ 11 — కేరళ మంత్రివర్గం రాజీనామాను గవర్నర్ శ్రీ వి. వి. గిరి ఆమోదించారని, ఈ మధ్యాహ్నం నుంచి ఇది అమలుకు రాగలదని ప్రభుత్వం నిన్న విడుదల చేసిన ప్రకటన తెలుపుతున్నది.

కేరళ పరిపాలనా బాధ్యతలను తాను స్వీకరించినట్టు రాష్ట్రపతి ప్రకటించిన వెంటనే గవర్నర్ శ్రీ గిరి ఒక ప్రకటన చేస్తూ పరిపాలనను సాధ్యమైనంతవరకు సాగించడంలో తోడ్పడవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

భారత ప్రభుత్వంతో కేరళ వ్యవహారాలను గురించి సంప్రతింపులు సాగించే నిమిత్తం గవర్నర్ శ్రీ గిరి ఈ నెల 15 వ తేదీన ఢిల్లీ వెళ్ళనున్నారు.

ఆయన సెప్టెంబర్ 19 వ తేదీ వరకు అక్కడ వుంటారు.

రేపు శ్రీ గిరి కేరళ సెక్రటేరియట్‌కు వెళ్ళి వివిధ శాఖల కార్యదర్శులను, ఇతర ఉన్నతాధికారులను కలుసుకుంటారు.

పత్రికా పరిశ్రమలో గుత్త ఆధిపత్యం

ప్రెస్ కౌన్సిల్ బిల్లుపై చర్చ సందర్భంలో రాజ్యసభలో పలువురు సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11— ప్రెస్ కౌన్సిల్ బిల్లుపై నిన్న రాజ్యసభలో చర్చ సందర్భంలో వార్తాపత్రిక పరిశ్రమలో గుత్తాధిపత్యాన్ని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భూపేశ్ గుప్తా, శ్రీ నిరేన్ ఘోష్‌లు నిశితంగా విమర్శించగా విదేశ ఆర్థిక సహాయంతో నిర్వహించబడుతున్న వార్తా పత్రికలవల్ల గొప్ప ప్రమాదం కలదని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సిన్హా హెచ్చరించారు.

శ్రీ భూపేష్ గుప్తా తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రెస్‌కమిషన్ సిఫారసులుతగినంతగా లేకపోయినప్పటికి వాటిని ఎట్టి మార్పులుకి లేకుండా ఈ బిల్లులో పొందుపరచాలని సూచించారు.

ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ప్రెస్ కౌన్సిల్‌కు కొన్ని న్యాయ నిర్వహణాధికారాలు వుండాలని ఆయన చెప్పారు. ఆ కౌన్సిల్‌లో యజమానులైన సంపాదకులకు కాకుండా వర్కింగ్ జర్నలిస్టులను ప్రాతినిధ్యం వుండాలని కూడా ఆయన కోరారు.

దేశంలో వార్తాపత్రికల గుత్తాధిపతులలో కమ్యూనిస్టు పార్టీ ఒకటన్న ఉపమంత్రి వాదనను ఆయన ఖండించారు. కమ్యూనిస్టు పార్టీ వారి యాజమాన్యంలో వార్తాపత్రికల మొత్తం సర్క్యులేషన్ 82,820 మాత్రమేనని శ్రీ గుప్తా వెల్లడించారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సిన్హా మాట్లాడుతూ వార్తాపత్రికలలో గుత్తాధిపత్యం ప్రమాదకరం అనడంలో సందేహం లేదని, అయితే విదేశ ఆర్థిక సహాయంతో నిర్వహించబడే పత్రికలవల్ల మరింత ప్రమాదం కలదని అన్నారు. వార్తాపత్రికల యాజమాన్యం కొద్దిమంది చేతులలో వున్నదని ఆయన అన్నారు.

అశ్లీలమైన వార్తలను గురించి శ్రీ సిన్హా ప్రస్తావిస్తూ, ఇట్టి పత్రికలను ప్రోత్సహించకుండా ప్రెస్ కౌన్సిల్ చూడాలని కూడా ఆయన అన్నారు.

ప్రెస్ కౌన్సిల్ అధ్యక్షునిగా ప్రధాన న్యాయమూర్తి కియామకానికి ఆయన అభ్యంతరం తెలిపారు. ఇది అనవసరమైన వివాదానికి దారితీయగలదని కూడా శ్రీ సిన్హా చెప్పారు.

ఈ బిల్లు వల్ల పత్రికలకు ఆశించిన స్వాతంత్ర్యం లభించదని శ్రీ నిరేన్ ఘోష్ అన్నారు.

ప్రెస్ కౌన్సిల్‌లో వార్తాపత్రికల యజమానులు సభ్యులుగా వుండరాదని ఆయన సూచించారు.

ప్రెస్ ట్రస్టు ఆఫ్ ఇండియాను స్వయం నిర్వహణాధికారం గల సంస్థగా చేయాలని ఆయన సూచించారు.

వార్తాపత్రికలకు ప్రకటనలు ఇవ్వడం ప్రభుత్వం వివక్ష చూపెట్టిన పక్షంలో ప్రభుత్వాన్ని విమర్శించే అధికారం వుండాలని సంయుక్త సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ జి. మురహరి కోరారు.

ఈ బిల్లుపై చర్చ తిరిగి వచ్చే వారంలో ప్రారంభమౌతుంది.

కరాచీ రావలసిందిగా స్వర్ణసింగ్‌కు ఆహ్వానం

భుట్టో ధ్రువీకరణ

కరాచీ, సెప్టెంబర్ 1—సంభాషణలకు పాకిస్తాన్ సందర్భించవలసిందిగా తాను భారత విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్‌ను ఆహ్వానించినట్టు పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టో నిన్న ధ్రువీకరించారు.

భుట్టో పత్రికలవారితో మాట్లాడుతూ ఆ ఆహ్వానాన్ని శ్రీ స్వర్ణసింగ్ ఆమోదించిన తర్వాత ఉభయుల అంగీకారంతో సమావేశానికి తేదీ నిర్ణయం జరుగుతుందని శ్రీ భుట్టో చెప్పారు.

శిఖరాగ్ర సభకు తగిన ప్రాతిపదికను ఏర్పాటు చేయడానికి విదేశాంగ మంత్రుల సమావేశం ప్రయోజనకారి కాగలదని శ్రీ భుట్టో అన్నారు.

బందరు, సెప్టెంబర్ 11—శ్రీ పేరిని కృష్ణమూర్తి అధ్యక్షతను చిలకలపూడిలో జరిగిన సమావేశంలో ప్రత్యేకంగా బందరు నీటి బస్సు ప్రయాణీకుల సంఘాన్ని ఇటీవల ఏర్పాటు చేశారు.

బోకారో ఉక్కు ఫ్యాక్టరీపై సోవియెట్ నిపుణుల నివేదిక

ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి అందగలదట

జెమ్‌షెడ్‌పూర్, సెప్టెంబర్ 11—రష్యన్ సాంకేతిక నిపుణుల బృందం బొకారో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన విషయమై ఇక్కడి జాతీయ లోహపరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ బి. ఆర్. నిజావన్‌తో చర్చలు నిన్న ముగిసినవి.

15 మంది సభ్యులుగల ఈ బృందానికి శ్రీ ఎస్.వి గౌవర్ నాయకత్వం వహించారు. వీరివెంట బొకారో ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. ఎమ్. జార్జి కూడా వున్నారు.

ఈ నిపుణుల బృందం మాస్కోకు తిరిగి వెళ్ళడానికి ముందు, ఈ నెలాఖరులోగా కేంద్ర ఉక్కు గనుల మంత్రిత్వశాఖ వారికి వివరమైన నివేదికను అందజేయగలదని భావిస్తున్నారు.

బొకారో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన విషయమై రష్యా, ఇండియాల మధ్యభాగంలో ఒప్పందం కుదరగలదని కూడా తెలిసివచ్చింది.

ఇప్పటి సూచనలను బట్టి, బొకారో ఫ్యాక్టరీ నిర్మాణ కార్యక్రమం 1965 సెప్టెంబర్‌లోను, ఉత్పత్తి 1969 లోను ప్రారంభం కాగలదని తెలుస్తున్నది.

మైసూరు అసెంబ్లీ సభ్యుడు సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు అయిన శ్రీ ఎస్. గోపాలగౌడ సెప్టెంబర్ రెండవ తేదీన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, మైసూరు ముఖ్యమంత్రిపై, ఆయనసహచరులపై చేసిన అవినీతి ఆరోపణలను న్యాయ విచారణలో రుజువు కాకపోతే తాను రాజీనామా చేయగలనని ప్రకటించినట్టు షిమోగా వార్త.

దక్షిణ మండలంలో సక్రమంగా బియ్యం రవాణా

-శ్రీ బలరామరెడ్డి సూచన

మద్రాసు, సెప్టెంబర్ 11— ఆంధ్రనుంచి బియ్యం నిర్ణీత ధరలకు దక్షిణ మండలంలోని రాష్ట్రాలకు సక్రమంగా సరఫరా కావడానికి వీలుగా దక్షిణాదిలోని రాష్ట్ర ప్రభుత్వాల మధ్య తగు ఏర్పాట్లు చేసుకొనడం సముచితమని ఆంధ్రప్రదేశ్ ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి నిన్న ఇక్కడ సూచించారు.

శ్రీ బలరామరెడ్డి నిన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ నుంచి సెప్టెంబర్ ఒకటవ తేదీనుంచి మద్రాసు రాష్ట్రానికి బియ్యం రోజుకు సగటున 130 వాగ్గెన్ల చొప్పున నిరంతరాయంగా సరఫరా అవుతున్నవని, అందుచేత మద్రాసు నగరంలో ఉన్నపుడు బియ్యానికి కొరతగా వున్నదన్న వార్త వినగానే ఆశ్చర్యపడినానని చెప్పారు.

మద్రాసులో కంటే కేరళ, మైసూరు రాష్ట్రాలలో ధరలు హెచ్చుగా వున్న కారణాన అక్కడి వ్యాపారులు ఆంధ్రప్రదేశ్‌కు నేరుగా వచ్చి రైతులవద్ద, మిల్లర్లవద్ద, బోకు వ్యాపారులవద్ద నుంచి కొనవలసిన సరుకును పొందవచ్చునని మంత్రి చెప్పారు.

ప్రస్తుతం అమలులోవున్న చట్టాలనుబట్టి దక్షిణ మండలంలో ఫలానా వ్యాపారికి మాత్రమే విక్రయించాలని ఆంధ్ర ప్రభుత్వం బలవంతపెట్టజాలదని ఆయన పేర్కొన్నారు.

బియ్యం సరఫరా విషయంలో దక్షిణ మండలంలోని రాష్ట్ర ప్రభుత్వాలు తగు ఏర్పాట్లు చేసుకొనడం సముచితమని శ్రీ బలరామరెడ్డి సూచించారు.

లారీలద్వారా బియ్యం రవాణా కావడం ప్రభుత్వానికి నష్టదాయకంగా వున్నదని, ఈ రవాణాను కంట్రోల్ చేయడం కష్టతరంగా వున్నదని, పైగా ఎంతో స్టాకు దొంగ రవాణా కావడంచేత అమ్మకం పన్ను నష్టపోవడం జరుగుతున్నదని మంత్రి పేర్కొన్నారు.

"సరిహద్దులో చెక్ పోస్టులను కట్టుదిట్టం చేయాలి"

బియ్యం దొంగ రవాణా కాకుండా సరిహద్దులో చెక్ పోస్టులను నెలకొల్పి వాటిని పటిష్ఠం చేయాలని ఆయన సూచించారు.

మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలకు 80 వేల టన్నుల బియ్యాన్ని రెండు మాసాల వరకు సప్లయి చేయడానికి ఆంధ్ర ప్రభుత్వం అంగీకరించినదని, ఈ మొత్తంలో 16 వేల టన్నుల ముతకరకం బియ్యం మైసూరు రాష్ట్రానికి, పది వేల టన్నులు మద్రాసు నగరానికి, మిగత 54 వేల టన్నుల ఉప్పుడు బియ్యం మూడు రాష్ట్రాలకు సరఫరా కాగలదని తెలిపారు.

బియ్యం సరఫరా సక్రమంగా జరగడానికి ఆంధ్రప్రభుత్వం సాధ్యమైనన్ని చర్యలు తైకొనగలదని శ్రీ బలరామరెడ్డి హామీ ఇచ్చారు.

ఆర్. టి. సి. ఉద్యోగుల సమ్మె వాయిదా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 11 — ఈ నెల 15వ తేదీన ప్రారంభం కావలసి వున్న రోడ్డు రవాణా ఉద్యోగుల సమ్మెను ఈ నెల 22వ తేదీ వరకు వాయిదావేశారు.

ఉద్యోగులకు, అధికారులకు మధ్య సామరస్యాన్ని సాధించడానికి చర్చలు కొనసాగుతున్నందువల్ల పై చర్య తీసుకొన బడిందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ముగ్దుమ్ మొహియద్దీన్ నేడిక్కడొక ప్రకటనలో తెలియజేశారు.

సామరస్య సాధన చర్చలు ఈ నెల 15వ తేదీన తిరిగి జరుగనున్నవి. ఈ చర్చల ఫలితాలు ఏ విధంగా వుండగలవో తానిప్పుడే చెప్పజాలనని శ్రీ ముగ్దుం అన్నారు.

గుంటూరు, సెప్టెంబర్ 11—స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆర్టు థియేటర్స్ కార్యదర్శి, కర్షకుడు అయిన శ్రీ తాముబూరి వెంకటేశ్వరరావు గత ఎనిమిదవ తేదీ సాయంత్రమరణించారు. వీరికి తండ్రి, తల్లి, భార్య, ఒక కుమారుడు కలరు.

గోండా లోకసభ సీటుకు ఎన్నిక

అలహాబాద్ హైకోర్టుచే శ్రీ గుప్తా అర్జీ త్రోసివేత

అలహాబాద్, సెప్టెంబర్ 11— గోండా పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి లోకసభకు తన ఎన్నిక చెల్లరాదని నిర్ణయిస్తూ ఎలెక్షన్ ట్రిబ్యునల్ జారీచేసిన ఉత్తర్వు అమలును నిలుపుదల చేయాలని కోరుతూ కాన్పూరు పారిశ్రామికవేత్త శ్రీ రామరత్న గుప్తా పెట్టుకున్న అర్జీని అలహాబాద్ హైకోర్టు డివిజన్ బెంచి నేడు తీర్పు చెప్పింది.

జంట నగరాలలో మైదాపిండి కొరత

చిన్న బేకరీల మూసివేత

హైదరాబాద్, సెప్టెంబర్ 11— మైదాపిండి తగినంతగా లభ్యం కానందువల్ల నగరంలో చిన్న బేకరీలు మూతపడవలసి వచ్చిందని బేకరీ యజమానుల సంఘం అధ్యక్షుడు శ్రీ సత్యజిత్ క్వాజా నిన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

బేకరీల పరిశ్రమకు ప్రభుత్వం తోడ్పడగలదన్న ఆశాభావంతో మరిగొంతమంది తమ బేకరీలను చిక్కులతోనే కొనసాగిస్తున్నారని అయన తెలియజేశారు.

రొట్టెలు, బిస్కట్ల తయారీకి జంటనగరాలలో నెలకు 3900 బస్తాల మైదా అవసరమవుతున్నదని ఆయన పేర్కొన్నారు.

నగరంలో 102 బేకరీలు రొట్టెలు, బిస్కట్లు మొదలైనవాటిని ప్రజలకు అందజేయడమేగాక, ఆసుపత్రులకు, సైనికక్షేత్రాలకు, కాన్వెంట్లకు, హాస్టల్స్‌కు, రైల్వేశాఖకు, ఎన్. సి. సి. కాడెట్ సెంటర్లకుకూడా సప్లయి చేస్తున్నవని చెప్పారు.

మైదాపిండి కొంతవల్ల ధరకూడా హెచ్చిన బట్టి తెలుస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వం ఒక టిన్ కేటాయి చేసప్పుడు కేంద్ర ఆర్థిక మంత్రి అభ్యంతరం చెప్పే ప్రశ్న లోలోనే వస్తుందని ఆయన అన్నారు.

ఈ సమస్యలు ప్రధానమైనవి అయినందున ముఖ్యమంత్రి స్వయంగా శ్రద్ధ వహించాలని శ్రీ సత్యనాథం కోరారు.

గోదావరిపై రెండవ బరాజ్ నిర్మాణం

ప్రపంచం బ్యాంకునుంచి ఋణసేకరణకు యత్నించాలని శ్రీ తెన్నేటి సూచన

హైదరాబాద్, సెప్టెంబర్11— అసెంబ్లీలో నేషనల్ కాన్వెంషన్ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం గోదావరిపై రెండవబరాజ్ నిర్మించే నిమిత్తం ప్రపంచ బ్యాంకు నుంచి ఋణసహాయము పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించవచ్చునని సూచించారు.

ముఖ్యమంత్రికి ఒక లేఖ వ్రాస్తూ రైతుల నుంచి వసూలు చేయవలసిన అభివృద్ధి పన్ను పూర్తిగా వసూలయ్యే వరకు ప్రభుత్వం నోచి వుండవలసిన అవసరం లేదని శ్రీ విశ్వనాథం తెలిపారు.

ఈ కానవం హామీపై బరాజ్ నిర్మాణానికి కావలసిన సొమ్మును ప్రపంచం బ్యాంకు నుంచి అప్పుగా పొందడానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించవచ్చునని అయన సూచించారు.

అభివృద్ధి పన్ను వసూలైనప్పుడు ఈ ఋణాన్ని తిరిగి చెల్లించవచ్చునని అయన అన్నారు.

పోలవరం బరాజ్ గురించి తెలియజేస్తూ ఈ ప్రతిపాదన చేసినవారు గోదావరి బరాజ్‌ను సత్వరమే నిర్మించవలసిన అవసరాన్ని గుర్తించలేదని చెప్పవచ్చునని, అయితే, పోలవరం బరాజ్‌ను నిర్మించినప్పుడు కొన్నిలక్షల ఎకరాల భూమి అదనంగా సాగుకి రాగల అవకాశం వున్నదని ఆయన చెప్పారు. అందుచేత దానిని పేరుగా నిర్మించాలని. వాస్తవానికి ఆదిలో అనుకున్న ప్రకారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి అయ్యేటప్పటికి ఈ బరాజ్ నిర్మాణం కూడా పూర్తి కావలసి వున్నదని కాబట్టి ఇప్పటి నుంచి అయినా ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించవచ్చునని. అయితే, గోదావరి బరాజ్‌తో దాన్ని ముడిపెట్టరాదని శ్రీ విశ్వనాథం వివరించారు.

రాజమండ్రి వద్ద రైలు-రోడ్డు వంతెన నిర్మాణం ప్రతిపాదన గురించి పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం ఒక కోటి రూపాయలను ఇవ్వడానికి అంగీకారం చేసిన పక్షంలో వాయిదాల ప్రకారం సొమ్మును కాబట్టడానికి రైల్వే అధికారులు తగు సర్దుబాటు చేయగలరని, అప్పుడు రోడ్డు-వంతెన నిర్మాణం పూర్తి కాగలదని శ్రీ విశ్వనాథం తెలిపారు.

రైల్వే అధికారులు అక్టోబర్‌లో రెండర్లు కోరగలరని తమకు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వం ఒక టిన్ కేటాయి చేసప్పుడు కేంద్ర ఆర్థిక మ

రాష్ట్రంలో ఆహార ధాన్యాల నిల్వలు

సరిపడినంతగా కలవని మంత్రి ప్రకటన

నిల్వల ప్రకటనకు త్వరలో మరొక నిబంధన రూపొందించ నున్నట్టు శ్రీ బలరామరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 11—

ఆహార ధాన్యాల నిల్వకు తమ స్థలాన్ని అద్దెకు ఇచ్చిన ఇంటి యజమానులు ఆ స్థలంలో వున్న నిల్వలను వారు ప్రకటించే ట్టు చేయడానికి త్వరలో నిబంధన రూపొందించనున్నట్టు వ్యవసాయ మంత్రి శ్రీ బలరామరెడ్డి నిన్న ఇక్కడ తెలిపారు.

భారత యువక సమాజ్ ఆధ్వర్యాన "దేశంలో ఆహార పరిస్థితి"పై ఏర్పాటైన గోష్ఠికి (శ్రీ) బలరామరెడ్డి అధ్యక్షత వహిస్తూ, ఉత్పత్తిదారులు. మిల్లర్లు, వర్తకులు ఇంత వరకు రెండు లక్షల టన్నుల ఆహార ధాన్యాల నిల్వలను ప్రకటించారని చెప్పారు.

రాష్ట్రంలో చాలినంతగా ఆహార ధాన్యాలు కలవని, కంట్రోలు ధరలకు బియ్యం విక్రయానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసినందువల్ల ఇంక ఆందోళన చెందనవసరం లేదని ఆయన అన్నారు.

ధాన్యం దరలు : 19న ఢిల్లీలో మంత్రుల సమావేశం

వచ్చే వంట కాలానికి ధాన్యం ధరల నిర్ణయానికి సెప్టెంబర్ 19 వ తేదీన ఢిల్లీలో ఆహార మంత్రుల సమావేశం జరుగగలదని ఆయన వెల్లడించారు.

చిన్న ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధరలు నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వం ఆతురత చెందుతున్నదని ఆయన చెప్పారు.

రాజధానిలో బియ్యం, చక్కెర, గోధుమలను నిర్ణీత ధరలకు పేదలందరికి సక్రమంగా అందేటట్టు చేయడానికై సెప్టెంబర్ 20 వ తేదీ నాటికి ఇంటింటికీ గుర్తింపు కార్డులు అందజేయబడగలవని ఆయన తెలిపారు.

చిల్లరవర్తకులకు బియ్యం వంపిణీ బాధ్యతను టోకు వర్తక సంఘానికి అప్పగించిన చర్యను శ్రీ బలరామరెడ్డి సమర్థించారు. ప్రభుత్వం ప్రత్యక్షంగా ఈ వంపిణీ కార్యక్రమం చేపట్టడం సాధ్యం కాదని ఆయన వివరించారు.

దేశంలో ఆహారోత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించనపుడుగాని ఇతర రంగాలలో పురోగమించజాలమనిఆయన చెప్పారు.

కొన్ని జిల్లాలలో వాతావరణ పరిస్థితులు అనుకూలించనప్పటికి ఈ ఏడాది పంట చాలా బాగా వుండవచ్చునని తాను భావిస్తున్నట్టు ఆయన తెలిపారు.

తిమ్మారెడ్డి ప్రసంగం

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీతిమ్మారెడ్డి చర్చను ప్రారంభిస్తూ, ఆహార ధాన్యాల వాణిజ్యం ప్రభుత్వం చేపట్టే విషయంలో ప్రమాదాలవల్ల ప్రభుత్వాన్ని హెచ్చరించారు,

ఆహార పదార్థాల ధరల విషయంలో ప్రస్తుతపు ఆందోళన చాలవరకు రాజకీయ సంబంధమైనదని ఆయన అన్నారు.

బెంగాల్ కరువు పరిస్థితి ఎన్నటికి పునరావృతం కాబోదని. ఇప్పటి పరిస్థితి ఏమి ఆందోళకరం కాదని ఆయన హామీ ఇచ్చారు.

పి. వి. సి. ఉపాధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు మాట్లాడుతూ, ఆహార ధాన్యాల వంపిణీ యంత్రాంగం లోపభూయిష్ఠంగా వున్నదని. సహకార సంఘాల ద్వారా ఆహార ధాన్యాల వంపిణీ జరగాలని సూచించారు.

దీర్ఘకాలంపాటు విదేశాలనుంచి ఆహార ధాన్యాలు దిగుమతి చేసికొనడానికి ఆయన తీవ్రవ్యతిరేకతను వెలిబుచ్చారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ ఒ. పుల్లారెడ్డి కూడా కాలనిర్ణయం లేకుండా ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవడాన్ని వ్యతిరేకించారు.

పోస్టుగ్రాడ్యుయేట్ల సంఘం అధ్యక్షులు శ్రీ కె. శేషవరావు మాట్లాడుతూ ప్రభుత్వానికి స్థోమతలేనంపట్ల నిజంగా విశ్వాసంవున్నవక్షంలో ఆహార ధాన్యాల వాణిజ్యాన్ని తాము వెంటనే చేపట్టాలని అన్నారు.

ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ తోట ఆనందరావు మాట్లాడుతూ కరువు భత్యాన్ని జీవన వ్యయంతో ముడిపెట్టాలన్న తమ కోర్కెను పునరుద్ఘాటించారు.

అంతకుముందు శ్రీ పాంచజన్యం అతిథులను పరిచయంచేశారు.

భారత యువకసమాజ్ కార్యదర్శి శ్రీ జి. రామకృష్ణ వందన సమర్పణ చేశారు.

బియ్యం రవాణాలో ఇబ్బందులు

ఆంధ్ర ప్రభుత్వానికి మద్రాసు రాష్ట్రం విజ్ఞప్తి

మద్రాసు, సెప్టెంబర్ 11—ఆంధ్ర ఉత్పత్తిదారులనుంచి మద్రాస ప్రభుత్వం బియ్యం నిల్వలు సేకరించుకొనడంలో సహకార సంఘాలు, ప్రయివేటు వంస్థలకు తోడ్పడవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని మద్రాసు ప్రభుత్వం కోరింది.

ఆంధ్రనుంచి నిర్ణీత ధరలకు మద్రాసుకు ముడిబియ్యం, వుప్పుడు బియ్యం సక్రమంగా తరలించబడేటట్టు చూడాలని మద్రాసు ప్రభుత్వం కోరింది.

మద్రాసు ప్రభుత్వ ఆహారశాఖ కార్యదర్శి శ్రీ విశ్వనాథన్ నిన్న ఇక్కడకు వచ్చిన ఆంధ్ర మంత్రి శ్రీ బలరామరెడ్డిని కలుసుకొని ఆంధ్రనుంచి మద్రాసుకు బియ్యం తరలింపు విషయంలో ఎదురవుతున్న చిక్కులను గురించి వివరించారు.

తాను ఈవిషయంలో సాధ్యమైనంతమేరకు సహాయం అందచేయగలనని మంత్రి హామీ ఇచ్చారు.

ఆహార మండలాల రద్దు సమస్య

లోకసభలో మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 — బియ్యం మండలాల భవిష్యత్ విషయమై రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంప్రతించి అక్టోబర్‌లో గాని, నవంబర్‌లోగాని ఒక నిర్ణయం తీసికొనగలమని తాను ఆశిస్తున్నట్టు కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న లోక సభలో వెల్లడించారు.

గోధుమ మండలాల విషయమై వచ్చే ఏప్రిలవరిలో నిర్ణయం తీసికొనబడగలదని ఆయన చెప్పారు.

ప్రస్తుత సీజన్ మధ్యలో మండలాలను రద్దు చేయడం సాధ్యం కాదని, తాను పెక్కుసార్లు వివరించానని ఆయన చెప్పారు.

జాతీయం చేసిన పాఠ్యగ్రంథాలు

గైడ్‌లను విక్రయించరాదని ప్రభుత్వం ఉత్తర్వు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 11—జాతీయం చేసిన పాఠ్యగ్రంథాలకు గైడు పుస్తకాలను విక్రయించరాదని తాము నియమించిన రిజిస్ట్రర్ ఏజంట్లకు ప్రభుత్వంవారు ఆదేశాలు పంపారు.

జాతీయంచేసిన పాఠ్యగ్రంథాలను. ప్రభుత్వ ప్రచురణలను విక్రయించడానికి, వంపిణీ చేయడానికి 1964-65 సంవత్సరానికి రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ కొంతమంది ఏజెంట్లను నియమించారు.

పై ఆదేశాన్ని ఖచ్చితంగా పాటించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. జాతీయ పాఠ్యగ్రంథాలకు గైడులను ప్రచురించినా, లేక విక్రయించినా అట్టి ఏజెంట్లపై ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుంది.

ఉపాధ్యాయులు, తలిదండ్రులు గైడుల వినియోగాన్ని నిరుత్సాహపరచి, విద్యా ప్రమాణాలను మెరుగు పరచడంలో అధికారులకు తోడ్పడవలసిందిగా ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

145 లక్షల పౌనుల బ్రిటిష్ ఋణసహాయపు ఒప్పందాలపై ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి శ్రీ పి. గోవిందన్ నాయర్, బ్రిటిష్ హైకమిషనర్ సర్ పాల్‌గోర్ బూత్ సంతకాలు చేస్తున్న దృశ్యం

బొకారో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలో పురోగతి

స్థల సేకరణ జరుగుతున్నదని వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11—

బొకారో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ జరుగుతున్నదని, పట్టణ నిర్మాణం ప్రారంభమైనదని, సర్వేవంటి కార్యక్రమాలు కొనసాగుతున్నవని కేంద్ర ఉక్కు, గనుల శాఖా మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న రాజ్యసభలో చెప్పారు.

బొకారో ఉక్కు కర్మాగారంలో ఎక్కువ మంది భారతీయ సాంకేతిక నిపుణులకు అ ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన విషయాలను నేర్పవలసిందిగా భారత ప్రభుత్వం రష్యన్‌లను కోరగలదని ఆయన అన్నారు.

బొకారో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలో భారతీయ సిబ్బంది ఎవరూ పాల్గొనకుండా మొత్తం కార్యక్రమాన్ని కేవలం సోవియెట్ నిపుణులే నిర్వహిస్తారా అని శ్రీ ఎం. ఎస్. గురుస్వామి ప్రశ్నించగా మంత్రి పై సమాధానమిచ్చారు.

భిలాయి వంటి ప్రాజెక్టుల విషయంలో కూడా పెక్కుమంది భారతీయులు నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్నారని ఆయన చెప్పారు.

బొకారో ఉక్కు కర్మాగారం నిర్మాణానికి సంబంధించిన అంశాలపై రష్యన్ బృందం గత నెల రోజుల నుంచి సాంకేతిక చర్చలు జరుపుతున్నదని శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

నిర్మాణం జరుగుతున్న కొలది ఎక్కువ మందికి ఆ ప్రాజెక్టులో ఉద్యోగాలివ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు. అట్టి ప్రాజెక్టులకు ఉద్యోగులను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గాకుండా సెలక్షన్ కమిటీ ద్వారా నిర్ణయించడమే సముచితమని ఆయన పేర్కొన్నారు.

లక్ష టన్నుల ముడి ఇనుము దిగుమతి

1964 అక్టోబరునాటికి వాయిదాల పద్ధతిపై లక్ష టన్నుల ముడి ఇనుము దిగుమతి చేసుకొనడానికి ఒక ఒప్పందం జరిగిందని రాజ్యసభలో శ్రీ దహ్యాభాయి పటేల్ ప్రశ్నకు శ్రీ సంజీవరెడ్డి సమాధానం చెప్పారు.

మంత్రుల పర్యటన

హైదరాబాద్, సెప్టెంబర్ 11—రాష్ట్ర న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈనెల 14 వ తేదీన ఇక్కడనుంచి బయలుదేరి నాగార్జునసాగర్ వెడతారు. 15 వ తేదీన కావలి, తిరుపతి సందర్శిస్తారు. అనంతరం 19 వ తేదీన మద్రాసు వెళ్ళి, 22 వ తేదీకి హైదరాబాద్ తిరిగి వస్తారు.

రాష్ట్ర మద్య నిషేధ శాఖామంత్రి శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు ఈ నెల 12 వ తేదీన గుడివాడ వెడతారు. 13 వ తేదీన పాలకొల్లు వెళ్ళి ఆంధ్ర చిత్రకారుల ప్రదర్శనకు హాజరవుతారు. 14 వ తేదీకి రాజధానికి తిరిగి వస్తారు.

భారత పరిశ్రమల యజమానుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ నావల్ హెచ్. టాటా సెప్టెంబర్ 10 వ తేదీన సమాఖ్య 31 వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ దేశంలో కార్మిక శాసనాలు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా లేవని చెప్పినట్టు బొంబాయి వార్త.

ఆడంబరాలతో విందులు

ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబర్ 11—అడంబరాలను విడనాడాలన్న సంకల్పంతో ఇక నుంచి పెద్ద విందులను ఏర్పాటు చేయరాదని ప్రభుత్వం నిశ్చయించినట్టు ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

ఎవరైన ప్రముఖ వ్యక్తులకు మంత్రులు ఏర్పాటుచేసే విందులు కూడా చిన్న తరహాలోనే వుండగలవని ఆయన చెప్పారు.

పెద్ద యెత్తున ఆడంబరాలతో జరిగే విందులకు తాను హాజరు అవబోనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

దేశంలో ప్రజాస్వామ్య, సోషలిజం సాధన

కాంగ్రెస్ కార్యకర్తలు విభేదాలు విస్మరించి కృషి చేయాలని శ్రీ కామరాజ్ ఉద్బోధ

అమృత్‌సర్, సెప్టెంబర్ 11—

దేశంలో ప్రజాస్వామ్య, సోషలిజాన్ని సాధించడానికి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ విభేదాలను విస్మరించి సమైక్యంగా కృషిచేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నిన్న ఇక్కడ ఉద్బోధించారు.

శ్రీ కామరాజ్ నిన్న ఇక్కడకు రాగానే కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు.

అంతకుముందు అమృతసర్ రైల్వే స్టేషన్‌లో కాంగ్రెస్ అధ్యక్షునికి రాష్ట్ర మంత్రులతోసహా పెక్కుమంది ఘన స్వాగతమిచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్, హోం మంత్రి శ్రీ దర్బారాసింగ్ ప్రభృతులు శ్రీ కామరాజ్‌ను పుష్పమాలాలంకృతుని చేశారు.

అమృతసర్ న్యాయవాదుల సంఘం శ్రీ కామరాజ్‌కు స్వాగత పత్రాన్ని సమర్పించింది. దానికి ఆయన సమాధానమిస్తూ, దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పని చేసే తీరును న్యాయవాదులు నిరంతరం పరిశీలిస్తూ వుండాలని చెప్పారు. సామాన్య మానవుని ఇబ్బందుల పరిష్కారానికి కూడా వారు తోడ్పడాలని ఆయన ఉద్బోధించారు.

ఆ తర్వాత రైతుల సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయదారుల స్థితిగతులను మెరుగు పరచడానికే కాంగ్రెస్ కృతనిశ్చయమై వున్నదని ఆయన తెలియజేశారు.

సంపద కొందరి చేతులలో కేంద్రీకృతం కాకుండా నిరోధించడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు.

శ్రీ కామరాజ్ జలియన్‌వాలాబాగ్‌కు వెళ్ళి మృతవీరుల స్తూపంవద్ద పుష్పగుచ్ఛాన్ని వుంచారు.

బాబూజగ్‌జీవన్ రామ్ కాంగ్రెస్ కమిటి కాంగ్రెస్ అధ్యక్షునికి 50 వేల రూపాయల పర్సును యిచ్చింది.

"భారీ పరిశ్రమలకు వ్యతిరేకిని కాను"

ప్రధాని శాస్త్రి హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11—భారీ పరిశ్రమల నిర్మాణానికి తాను వ్యతిరేకిని కానని, అయితే సామాన్య ప్రజలకు సత్వర ప్రయోజనాన్ని చేకూర్చగల చిన్న చిన్న ప్రాజెక్టులను కూడా ప్రారంభించాలన్నదే తన అభిమతమని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు వివరించారు.

పరిశ్రమలు అభివృద్ధి చెందనిదే ఈ ఆధునిక యుగంలో ఏ దేశం అభివృద్ధిని సాధించజాలదని, అయినా కేవలం దీర్ఘకాలిక ప్రయోజనాలనిచ్చే కార్యక్రమాలను గురించి మాత్రమే యోచించి, ప్రజల తక్షణావసరాలను నిర్లక్ష్యం చేయడం తగదని ఆయన అన్నారు.

ఈ రెండింటి పట్ల తగుశ్రద్ధ తీసికొనడానికి వీలైన విధానం అవసరమన్నది తన అభిప్రాయమని ప్రధాని విశదం చేశారు.

మనం మూల విధానాలకు కట్టుబడి వుండడం అవసరమని, కాని పాత పద్ధతులనే గ్రుడ్డిగా అనుసరించడం మాత్రం తగదని ఆయన హెచ్చరించారు.

మార్పు చెందుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక పద్ధతులను అవలంబించాలని ఆయన ఉద్బోధించారు,

ఇతరుల అభిప్రాయాలను గౌరవించాలని ఆయన కాంగ్రెసు వాదులకు విజ్ఞప్తి చేశారు.

ఆచార్య వినోబాభావేకు జోహార్లను అర్పిస్తూ ఆచార్యుని కృషిని జాతీయ ప్రయోజనాలకు వినియోగించే నిమిత్తం ఒక విధానాన్ని రూపొందించాలని తాను సంకల్పించానని శ్రీ శాస్త్రి అన్నారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో ఈ విషయాన్ని గురించి ఇవివరకే చర్చించానని, ఈ నెలాఖరులో తిరిగి కలసుకొన్నప్పుడు సంప్రతింపులు కొనసాగించగలమని ఆయన తెలిపారు.

దక్షిణ ఆఫ్రికా పై ఆర్థిక ఆంక్షలు

బ్రిటన్, అమెరికాలు కూడా విధించేటట్టు ఢిల్లీ ఒత్తిడి చేయాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11—

ప్రపంచంలోని అన్ని నాగరిక దేశాలు-ముఖ్యంగా భారతదేశం-, దక్షిణాఫ్రికాపై ఆర్థిక సంబంధమైన ఆంక్షలను విధించవలసిందిగా అమెరికా, బ్రిటన్‌లపైన ఒత్తిడి తీసికొని రావాలని దక్షిణాఫ్రికా స్వాతంత్ర్యోద్యమ నాయకులు శ్రీ జె. బి. మార్క్స్, డాక్టర్ వై. ఎం. దాదూలు నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

దక్షిణాఫ్రికాలోని ప్రస్తుత పరిస్థితులను చెప్పారు. భారతీయులు, ఆఫ్రికన్లు కలసి భారత ప్రజానీకానికి, ప్రభుత్వానికి తెలియజేసే శాంతియుతంగా స్వాతంత్ర్యంకోసం పోరాటాన్ని కొనసాగిస్తున్నారని, అయితే వారి నిమిత్తం ఈ నాయకులు ఇద్దరూ ఇండియాలో పర్యటిస్తున్నారు.

ఆఫ్రో-ఆసియన్ సమైక్య సాధనకు కృషి చేస్తున్న భారతీయ సంఘం ఆధ్వర్యాన నిన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో శ్రీ మార్క్స్, శ్రీ దాదూలు ప్రసంగించారు.

దక్షిణాఫ్రికా ప్రజలను అక్కడి శ్వేతజాతి ప్రభుత్వం పెడుతున్న హింసలను శ్రీ మార్క్స్ వివరిస్తూ దాదాపు 150 లక్షల మంది ప్రజలను వేరుపరచి దేశ విస్తీర్ణంలోని 13 వ వంతులో మాత్రం వారు నివసించడానికి అనుమతిస్తున్నారని అన్నారు.

ఆఫ్రికన్లు ఇంకెంత మాత్రం దుర్బలులుగా వుండబోరని, స్వాతంత్ర్యోద్యమం బలపడుతున్నదని ఆయన చెప్పారు.

డాక్టర్ దాదూ ప్రసంగిస్తూ దక్షిణాఫ్రికాలో వున్న అయిదు లక్షల మంది భారతీయులు ఆఫ్రికన్ జాతీయులేనని, వారు అక్కడే స్థిరపడడానికి నిశ్చయించుకొన్నారని. అయితే, ప్రభుత్వం మాత్రం వారిని ఇండియా వంపించివేయడానికి ప్రయత్నిస్తున్నదని తెలిపారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి వివక్ష విధానం ఫలితంగా భారతీయులు అనేక బాధలకు గురిఅవుతున్నారని ఆయన అన్నారు.

శ్రీ స్వర్ణసింగ్ కొలంబో పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11—విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్ కామన్‌వెల్త్ శాఖ కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝా సమేతంగా నేటి ఉదయం ఇక్కడి నుంచి బయలుదేరి కొలంబో వెళ్లారు. ఆయన సింహళంలో మూడు రోజులపాటు సుహృద్భావ పర్యటన జరుపుతారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ (ప్రాజెక్టు) డిపార్టుమెంట్

టెండరు నోటీసు నెం. 6/64-65.

ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు శ్రీ నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరువారిచే గుంటూరులో వారి ఆఫీసునందు ది॥ 19-10-64 సాయంత్రం 4 గంటలవరకు తీసుకొనబడును.

	పని పేరు	ధరావత్తు	కాంట్రాక్టు కాలపరిమితి	టెండరు షెడ్యూల్స్ ఖరీదు సేల్సు టాక్సులోసహా
1.	నాగార్జునసాగరు కుడికాల్వమీద మై 50/3 (0+7+550)వద్ద అండర్ టన్నల్‌నిర్మాణం	రూ. 13,300/-	12 నెలలు	రూ.పై. 18-38
2.	నాగార్జునసాగరు కుడికాల్వమీద మై 53/6+400 వద్ద యెల్ క్లాస్ బ్రిడ్జి నిర్మాణము	5,800/-	12 నెలలు	12-76
3.	నాగార్జునసాగరు కుడి కాల్వమీద మై 53/7+200 వద్ద అండర్ టన్నల్ నిర్మాణము	8,250/-	18 నెలలు	12-76
4.	—డిటో— మై 55+4+585	4,800/-	18 నెలలు	14-80
5.	—డిటో— మై 56+1+300	8,450/-	18 నెలలు	13-78

గమనిక : శ్రీ నాగార్జునసాగర్ కెనాల్సు చీఫ్ ఇంజనీరువారివద్ద రూ. 50,000/-లు లమ్‌సమ్ డిపాజిట్ చేసి నిర్ణీతమైన బాండు వ్రాసినవారు పై నుదహరించిన ధరావత్తులో 2/5 వంతు మాత్రమే చెల్లించవచ్చును.

2. టెండరు ఫారములు ఒక్కొక్క పనికి సేల్సుటాక్సులో సహా పై నుదహరించిన రేట్ల ప్రకారము సొమ్ము చెల్లించి సూపరింటెండింగ్ ఇంజనీరువారి ఆఫీసు నుండి 12-10-64 తేదీ తదుపరి పొందవచ్చును.

3. టెండరు ఫారములకు ధరఖాస్తులు 30-9-64 తేదీలోపుగా పంపవలయును.

4. కంట్రాక్టు ఫారము L. S. (లమ్‌సమ్)

5. టెండరు ఫారములు ఖరీదు శ్రీ పే అండ్ అక్కౌంట్సు ఆఫీసర్, నాగార్జునసాగరు ప్రాజెక్టు, మాచర్ల వారిపేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లోగాని చెల్లించి సదరు డిమాండ్ డ్రాఫ్టు టెండరు ఫారములకొరకు దరఖాస్తులతో పంపవలయును.

(సం) A. కృష్ణంరాజు,
సూపరింటెండింగ్ ఇంజనీర్, (I.C)
నాగార్జున సాగర్ కెనాల్స్ సర్కిల్, గుంటూరు.

8-9-64.

"ధరల పెరుగుదలకు గుప్తధనం ఒక కారణం కావచ్చు" - లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10—

ధరల పెరుగుదలకు లెక్కకురాని డబ్బు ఒక కారణం కావచ్చునని, ఈ "అరిష్టాన్ని" తొలగించడానికి ఏ పద్ధతులను అనుసరించాలో ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ప్లానింగ్‌శాఖ స్టేట్ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు లోకసభలో చెప్పారు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ అడిగిన ప్రశ్నకు ఆయన పై విధంగా సమాధానమిచ్చారు.

వంటకు వినియోగించే నూనెల ధరలు కొద్దిగా పెరిగినవని శ్రీ భగత్ తెలియజేశారు. వేరుశనగ, నువ్వుల, ఆవనూనెల ధరలు కడచిన ఏడాదికంటే 30 నుంచి 52 శాతం వరకు పెరిగినవని మంత్రి వివరించారు. బెల్లం, తేయాకు దరలు తగ్గినవని ఆయన అన్నారు.

ఉన్ని వస్తువుల ధరలు నూటికి ఎనిమిది వంతులు పెరిగినవని, మిల్లు వస్త్రాల ధరలు రెండు శాతంలోపు పెరిగినవని, ఛేనేత, పట్టు, రేయాన్ వస్త్రాల ధరలు ఈ ఏడాది నూటికి రెండు వంతులు తగ్గినవని శ్రీ భగత్ వివరించారు.

ఔషధాలు, మందుల ధరలు 1963 ఏప్రిల్ నాటి స్థాయిలోనే కలవని ఆయన అన్నారు.

కొన్ని నిత్యజీవితావసర వస్తువుల ధరలు పెరగడానికి కారణం అవసరాలకు తగినంత ఉత్పత్తి లేకపోవడమేనని శ్రీ భగత్ వివరించారు.

వ్యయాన్ని సాధ్యమైనంత ఎక్కువగా తగ్గించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ వ్యయంలో ఈ ఏడాది 70 నుంచి 75 కోట్ల రూపాయల వరకు తగ్గించినట్టు ఆర్థికమంత్రి ప్రకటించారని, సాధ్యమైనంతమేరకు పొదుపు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగినదని కూడా శ్రీ భగత్ చెప్పారు.

దొంగ సొమ్ము ఎంత వున్నదీ తెలిసికొనడం కష్టమని, వాణిజ్యంలో అది ఎంత పాత్ర నిర్వహిస్తున్నదికూడా అంచనావేయడం సులభం కాదని ఆయన అన్నారు. అంతేగాకుండా దొంగ సొమ్ము ఏ రూపంలో అభివృద్ధి అవుతున్నదీ తెలుసుకొనడం మరింత క్లిష్టసమస్య అని కూడా శ్రీ భగత్ తెలియజేశారు.

కరువు భత్యం సమస్య :

కేంద్రప్రభుత్వపు కమిషన్ బహిష్కరణకు ఉద్యోగుల నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11—

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఎంత కరువు భత్యాన్ని చెల్లించాలన్న విషయాన్ని పరిశీలించడానికి ఒకే సభ్యునితో ప్రభుత్వం నియమించిన కమిషన్‌ను బహిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వోద్యోగులు, కార్మికుల సమాఖ్య జాతీయ మండలి నిన్న ఇక్కడ నిర్ణయించింది.

సమాఖ్యకు అనుబంధంగా 33 సంఘాలు వున్నాయి. సమాఖ్య జాతీయ మండలి నిన్న సమావేశంలో పాల్గొన్న అఖిల భారత రక్షణ శాఖోద్యోగుల సమాఖ్య కూడా కమిషన్‌ను బహిష్కరించాలన్న నిర్ణయాన్ని ఆమోదించింది.

అఖిల భారత రైల్వే సిబ్బంది సమాఖ్య కూడా నిన్న ఇలాంటి నిర్ణయాన్నే తీసికొన్నది.

కరువు భత్యం పథకాన్ని పరిశీలించే యోగ్యత ఏకసభ్య కమిషన్‌కు లేదని, తాత్కాలిక సహాయంగా పది రూపాయలను మంజూరు చేయాలని తాము చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం మన్నించకపోవడం శోచనీయమని కేంద్ర ప్రభుత్వోద్యోగుల జాతీయ మండలి ఒక తీర్మానంలో పేర్కొన్నది.

సెప్టెంబర్ 21వ తేదీన మొత్తం దేశంలో నిరసన దినం జరపాలని మండలి నిశ్చయించింది.

సెప్టెంబర్ పదవ తేదీన బీదర్‌లో ఒక కందకంలో పడిపోయి ఇద్దరు స్త్రీలు, ఒక శిశువు మరణించినట్టు గుల్బర్గా వార్త.

ఒకేసారి రెండు హత్యలు

అనంతపురం జిల్లా గ్రామంలో దుస్సంఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 11— అనంతపురం జిల్లా తొగరకుంట గ్రామం వెలుపల బోయతిమ్మయ్య. బొడ్ల సంజీవప్ప అనే ఇద్దరి మృతదేహాలు పడివున్నట్టు పోస్టల్ రన్నర్ ఒకరు గత మంగళవారం నాడు చూచినట్టు అధికారపూర్వకంగా ఇక్కడకుచేరిన సమాచారం ద్వారా తెలియువచ్చింది.

గ్రామంలోని రెండు ప్రత్యర్థివర్గాల మధ్య గల కలహాలే ఈ హత్యలకు కారణమని భావిస్తున్నారు.

తిమ్మయ్య సోదరుడు తాను అనుమానించిన ఆరుగురి పేర్లను తెలుపుతూ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండర్ నోటీస్

సీలు వేయబడిన టెండర్లు రిజిష్టరు అయిన మొదటి తరగతి కంట్రాక్టర్లుగాని లేక పెద్ద కంపెనీల నుండి దిగువ నుదహరించిన పనుల కొరకు తీసుకొనబడును.

	టెండర్లుతీసికొనబడు ఆఖరు తేదీ	కంట్రాక్టు పద్ధతి	ధరావతు డబ్బు	టెండరు ఫారముల ఖరీదు డబ్బు	పనిపూర్తి చేయు కాలము	టెండరు ఫారములు అమ్మబడు తేదీలు
1. కరీంనగర్ జిల్లా - మంథని తాలూకా పెద్దతుండ్లగ్రామం సమీపమున అర్రెవాగు ప్రాజెక్టును నిర్మించుట	30-9-64	లంప్‌సమ్	రూ. 22,000/-	రూ. 33-76	ఒక సంవత్సరం	22-9-64 నుండి
2. కరీంనగర్ జిల్లా-సుల్తానాబాద్ తాలూకా పెద్దబొంకూర్ గ్రామం సమీపమున హూస్సేన్‌మియ్యా వాగుపై ఆనకట్టను నిర్మించుట.	30-9-64	లంప్‌సమ్	3,000/-	11-22	ఒక సంవత్సరం	22-9-64 నుండి
3. ఖమ్మమ్ జిల్లా-మధిర తాలూకా లక్ష్మీపూర్ ప్రాజెక్టును నిర్మించుట	20-10-64	లంప్‌సమ్	17,000/-	32-64	ఒక సంవత్సరం	12-10-64 నుండి

1. టెండర్లు వసులకెదురుగా చూపబడిన తేదీలలో మధ్యాహ్నం గం. 3 కు తీసుకోబడి అదేదినము గం. 3½ కు తెరువబడును.
2. టెండర్లదస్తావేజుఫారం వగైరాలు పనులకెదురుగా చూపబడిన తేదీలనుండి ఆఫీసుపనిచేయుకాలంలో (సెలవుదినములుమినహా) పొందవచ్చును. ఇట్టిడబ్బు బ్యాంక్ లేక ట్రెజరీ వలనాద్వారా చెల్లించవలెను. ఎట్టి పరిస్థితుల్లోనైనా వాపసు ఇవ్వబడదు.
3. ఇన్‌కమ్ టాక్సు సేలు టాక్సు సర్టిఫికెట్లు పొందిన కంట్రాక్టర్లు మరియు కంపెనీలే టెండరు దాఖలు చేయవచ్చును.
4. యం. డి. యస్. యస్. మరియు ఇండియన్ స్టాండర్డు కోడ్ ఆఫ్ ప్రాక్టీసు ననుసరించి పని పూర్తిచేయవలయును.
5. టెండరు దాఖలుచేయు ఫర్మలు తమకు పూర్తిచేసిన పనుల లిస్టు దాఖలు చేయవలయును.
6. తదితర విషయములు, పనులయొక్క డిటయి

మలేసియా సమస్య

రాజీ తీర్మానాన్ని రూపొందించడానికి ఐవరీకోస్ట్ కృషి

న్యూయార్క్, సెప్టెంబర్ 11—

ఇండొనీసియాపై మలేసియా చేసిన ఫిర్యాదు విషయంలో ఉభయ పక్షాలకు ఆమోదయోగ్యమైన విధంగా తీర్మానాన్ని రూపొందించడానికి ఐవరీకోస్ట్ నిన్న రాత్రి ప్రయత్నాలు సాగిస్తున్నట్టు తెలియవచ్చింది.

నిన్న జరిగిన భద్రతాసంఘ సమావేశంలో మలేసియా ఇండొనీసియా ప్రతినిధులతో పాటు ఫిలిప్పీన్స్ ప్రతినిధి కూడా తమ వాదాన్ని తెలియ జేశారు.

సోవియెట్ యూనియన్, అమెరికా ప్రతినిధులు తమ దేశాల వైఖరులను స్పష్టం చేశారు.

బుధవారం నాడు జరిగిన చర్చలో మలేసియాలో తమ గెరిల్లాలు, తమపౌరులు ప్రవేశించారన్న విషయాన్ని అంగీకరించిన ఇండొనీసియా నిన్న తన వైఖరిని మార్చుకుని, కొన్ని సంఘటనలను తాము అంగీకరించలేదని, ఆగస్టులో జోహోర్ సమీపాన నౌకల ద్వారాగాని, అదే ప్రాంతంలో ఈ నెలలో ప్యారా ట్రూప్ దళాలుగాల ప్రవేశించలేదని వాదించింది.

తమ వాదాన్ని సమర్పించడం సంప్రదాయ విరుద్ధంగా కనిపించవచ్చునని, కాని, ఇండొనీసియా విప్లవం ఇంకా పూర్తికాలేదని తాను అనుసరించగల ప్రామాణిక గ్రంథాలేవీ లేవని, తాను వాస్తవ విషయాలను మాత్రమే తెలియజేస్తున్నానని ఇండొనీసియా ప్రతినిధి తెలిపారు.

అమెరికా వైఖరి

అమెరికా ప్రధాన ప్రతినిధి శ్రీ అడ్లయ్ స్టీవెన్‌సన్ ఇండొనీసియా చర్యను తీవ్రంగా నిరసిస్తూ, పరస్పర నిందారోపణలవల్ల ప్రయోజనం లేదని శాంతియుత పద్ధతిలో సమస్యను పరిష్కరించుకోనడం అవసరమని తెలిపారు.

ఫిలిప్పీన్స్ ప్రతిపాదన

ఆఫ్రో-ఆసియన్ మధ్యవర్తిత్వ సంఘం ద్వారా రాయబారాలు జరుపుకొనవలసిందిగా అన్ని పక్షాలకు విజ్ఞప్తి చేయాలని భద్రతా సంఘాన్ని ఫిలిప్పీన్స్ ప్రతినిధి కోరారు.

మలేసియా హోం మంత్రి డాటో ఇస్మాయిల్ తమపై చేసిన నయావలసత్వ ఆరోపణను ఖండిస్తూ, శాంతియుత సంప్రతింపుల ద్వారా సంపాదించుకొన్నంత మాత్రాన మలేసియా స్వాతంత్ర్యం పటుతరమైనదని కాదనడం శోచనీయమని తెలిపారు.

రాధాకృష్ణన్ మాస్కో రాక

(1 వ పేజీ తరువాయి)

మికోయాన్ స్వాగతం చెబుతూ ఇలా పేర్కొన్నారు :

"సోవియెట్ ప్రజలు మా పాతమిత్రులలో ఒకరిగా మిమ్మలను ప్రగాఢ అభిమానంతో ఆహ్వానిస్తున్నారు.

"భారత పౌరులపట్ల సోవియెట్ ప్రజలకు ఎంతో గౌరవభావం కలదు. భారతీయుల అసమానమైనగతచరిత్రపట్లమాకు గౌరవంకలదు. మా ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేసికొనాలన్న భారత ప్రజలు, ప్రభుత్వం వాంఛను మేము సానుభూతితో అవగాహన చేసికున్నాము.

"అన్ని రాజ్యాలు శాంతియుతంగా, మైత్రీభావంతో మెలగాలని, వలస తత్వం మంచి ప్రజలంతా విముక్తి చెందాలని సోవియట్ యూనియన్, ఇండియా వాంఛిస్తున్నవి."

"నమస్తే" అని హిందీలో అంటూ శ్రీ మికోయాన్ తన ఉపన్యాసం ముగించారు

డాక్టర్ రాధాకృష్ణన్ ప్రసంగం

భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ తమ ఉపన్యాసంలో ఈ క్రింది విధంగా పేర్కొన్నారు :

"ఇక్కడ వుండడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది. నేను ఇక్కడకు వచ్చినప్పుడల్లా సోవియెట్ భూమిలో చెప్పుకొనదగ్గ హర్షులను నేను గమనిస్తున్నాను.

"శ్రీ కృశ్చెవ్ అందరికీ మిత్రుడు. ప్రపంచ శాంతిసాధనకు ఆయన శాయశక్తులా కృషి చేస్తున్నారు.

"అణ్వస్త్ర నిషేధం పాక్షిక ఒప్పందం, అంతర్జాతీయ వివాదాల పరిష్కారానికి బల ప్రయోగం కూడదన్న ప్రతిపాదన, ప్రపంచ పోలీసు దళం కావాలన్న ఆయన ప్రతిపాదన ఇవన్నీ శాంతిసాధనకు ఆయన (కృశ్చెవ్) వాంఛను సూచిస్తున్నవి.

"శాంతి సుసాధ్యం. యుద్ధం అనివార్యం కాదు. మానవాళి ఈ లక్ష్యాలను గుర్తించినట్లయితే, వారు కృశ్చెవ్ ఆదర్శాలకు సమీపంగా వుండగలరు.

"అన్ని స్వేచ్ఛారాజ్యాలపలెనే, దేశంలో సోషలిస్టు సమాజ వ్యవస్థ స్థాపనకు, బయట సామ్రాజ్య తత్వాన్ని వ్యతిరేకించడానికి మేము కృషి చేస్తున్నాము.

"దేశంలో సోషలిస్టు వ్యతిరేక విధానం, దేశంవెలుపల సామ్రాజ్యాన్ని వ్యతిరేక విధానం స్వేచ్ఛారాజ్యాలు అవలంభించే మూలసూత్రాలు.

జిల్లా పరిషత్తుల అధ్యక్ష ఎన్నికలు

(1 వ పేజీ తరువాయి)

నేడు పరిషత్తు అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా శ్రీ మేడూరి నాగేశ్వరరావు ఎన్నికైనారు.

జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాదెళ్ళ సమితి ప్రెసిడెంటు శ్రీ వి. హనుమంతరావు ఏకగ్రీవంగా ఉపాధ్యక్షునిగా ఎన్నికైనారు.

అధ్యక్ష, ఉపాధ్యక్షుల పేరుమీద పార్లమెంట్ సభ్యుడు శ్రీ కాసు వెంగళరెడ్డి ప్రతిపాదించగా, లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు షేక్ గాలిబ్ బలపరిచారు.

ఎన్నికైన తర్వాత శ్రీ మేడూరు నాగేశ్వరరావును పూలమాలాంకృతుని చేశారు.

శ్రీ మేడూరు నాగేశ్వరరావును అభినందిస్తూ శ్రీయుతులు వెంగళరెడ్డి, వావిలాల గోపాలకృష్ణయ్య, రొండా నారపరెడ్డి, కేశవరావు, చేబ్రోలు హనుమయ్య, వెనిగళ్ళ సత్యనారాయణ, ఎన్. వెంకట్రావులు ప్రసంగించారు.

ఈ పదవికి తనను ఎన్నుకొన్నందుకు శ్రీ నాగేశ్వరరావు సభ్యులకు కృతజ్ఞత తెలియజేశారు.

శ్రీ నాగేశ్వరరావు జీవిత సంగ్రహం

శ్రీ మేడూరు నాగేశ్వరరావు స్వాతంత్ర్య పోరాటకాలంలో పెక్కుసార్లు జైలుకువెళ్ళారు. ఆయన ఉమ్మడి మద్రాసు, ఆంధ్ర శాసన సభలలో సభ్యుడుగా వున్నారు.

లోగడ ఒకసారి జిల్లాపరిషత్తు చైర్మన్‌గా కూడా పనిచేశారు.

భారతసేవక సమాజానికి శ్రీ నాగేశ్వరరావు కన్వీనర్.

నెల్లూరు జిల్లా పరిషత్తు అధ్యక్షునిగా శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి

నెల్లూరు, సెప్టెంబర్ 11—నెల్లూరు జిల్లా పరిషత్తు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, శ్రీ జి. కొండయ్య నాయుడు నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

జిల్లా కలెక్టర్ శ్రీ శ్రావణకుమార్ అధ్యక్షతన జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం నేడిక్కడ జరిగింది.

ఈ సమావేశానికి రాష్ట్ర పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి శ్రీ ఎ. వి. సుబ్బారెడ్డితో సహా 45 మంది సభ్యులు హాజరైనారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షపదవికి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ చంద్రశేఖరరెడ్డి పేరును శ్రీ అనం పంజీవరెడ్డి ప్రతిపాదించగా శ్రీ రామయ్య చౌదరి బలపరిచారు.

ఉపాధ్యక్ష పదవికి శ్రీ కొండపి నాయుడు పేరును శ్రీ అనం పంజీవరెడ్డి ప్రతిపాదించగా శ్రీ అల్లం కృష్ణయ్య బలపరిచారు.

అంతకుముందు ఈ క్రింద పేర్కొన్న అరుగురిని జిల్లా పరిషత్తు సభ్యులుగా కో ఆప్ట్ చేసికొన్నారు:

శ్రీయుతులు ఎన్. చంద్రశేఖరరెడ్డి, ఎన్. హరిశ్చంద్రరెడ్డి, టి. కామాక్షయ్య, పొక్కా చెంచయ్య, శ్రీమతి డి. జయలక్ష్మి విజయం, శ్రీమతి కె. రమణమ్మ.

అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నికైన తర్వాత మంత్రి శ్రీ ఎ. వి. సుబ్బారెడ్డి, శాసన సభ్యులు శ్రీ స్వర్ణ వేమయ్య, శ్రీ సిద్దయ్య నాయుడు గారలు ప్రసంగిస్తూ జిల్లా పరిషత్తు పరిపాలన సక్రమంగా జరిగేటట్టు అధ్యక్షులు కృషిచేయాలని, గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని కోరారు.

అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ చంద్రశేఖరరెడ్డి సమాధానమిస్తూ నాయకుల సలహాలను పాటించగలనని చెబుతూ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు ప్రజలందరూ తమ సహకారాన్ని అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎం. భోజరెడ్డి : హైదరాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షునిగా ఎన్నిక

హైదరాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షునిగా శ్రీ ఎం భోజరెడ్డి నేడు ఎన్నికైనారు.

శ్రీ భోజరెడ్డి పేరును డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య ప్రతిపాదించగా, డాక్టర్ ఎం. చెన్నారెడ్డి బలపరచారు.

శ్రీ వీరమల్లన్న పరిషత్ ఉపాధ్యక్షునిగా ఎన్నికైనారు.

కోఆప్టెడ్ సభ్యులుగా శ్రీమతి ఎం. శంకరమ్మ, శ్రీమతి రమాదేవి, శ్రీ సి. ముత్తుస్వామి, శ్రీ వీరాస్వామి ఎన్నికైనారు

ఆదిలాబాద్

ఆదిలాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షునిగా

మొన్న రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో ప్రీ-ప్రొఫెషనల్ కోర్సుకు మంత్రి శ్రీ ఏ. బలరామరెడ్డి ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

నాగభూమిలో శాంతి స్థాపన :

భారత ప్రభుత్వాధికారితో మైకెల్ స్కాట్ చర్చలు

కోహిమా, సెప్టెంబర్ 11—

నాగభూమి శాంతిసాధన సంఘం సభ్యుడు రెవరెండ్ మైకెల్ స్కాట్ నిన్న ఇక్కడ విదేశాంగమంత్రి శ్రీ వై. డి. గుండేవియాను కలుసుకొని చర్చలు జరిపారు.

ఆ తర్వాత శ్రీ గుండేవియా విలేకరులతో మాట్లాడుతూ నాగ భూమి సమస్య పరిష్కారానికి ఉద్దేశించిన శాంతి సమావేశం ఫలప్రదమై నాగభూమి ప్రభుత్వ సభ్యులతోను, బాప్టిస్టు చర్చి నాయకులతోను చర్చలు జరపగలనని చెప్పారు.

కోహిమాలో మామూలు పరిస్థితి నెలకొన్నందుకు, కర్ఫ్యూ గంటలను తగ్గించినందుకు ఆయన తన హర్షాన్ని వెలిబుచ్చారు.

నగరంలో కర్ఫ్యూ ప్రస్తుతం రాత్రి రెండ్మిది గంటల నుంచి ఉదయం నాలుగు గంటల వరకు అమలులో వుంటుంది.

శ్రీగుండేవియా అస్సాం గవర్నర్ శ్రీ విష్ణు సహాయంతో కలసి నిన్న ఇక్కడకు వచ్చారు ఆయన నాలుగు రోజుల పాటు ఇక్కడే వుండగలరని భావిస్తున్నారు.

ఐ. ఎ. సి. కారవెల్ సర్వీసుల రద్దు

పైలట్ల కొరత కారణంగా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10—పైలట్ల సంఖ్య చాలినంత లేకపోవడంవల్ల ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్‌వారు కారవెల్ సర్వీసులను రద్దుచేశారని నిన్న లోకసభలో కేంద్ర పౌర విమానయాన మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో ప్రకటించారు.

శ్రీ హరిశ్చంద్ర మాథుర్, మరికొంతమంది సభ్యుల కాల్ అటెన్షన్ నోటీసుకు మంత్రి సమాధానమిస్తూ, భారతీయ వాణిజ్య పైలట్లసంఘానికి, కార్పొరేషన్ మేనేజిమెంట్‌కు జరిగిన సంప్రతింపులు విఫలమైన ఫలితంగా పై చర్య తీసికొనవలసి వచ్చిందని తెలిపారు.

పైలట్ల సంఘానికి, మేనేజిమెంటుకు మధ్య ఒడంబడిక కుదిరే లోపుగా పైలట్లు యథాపూర్వకంగా పనిలోకి రాగలరని తాను ఆశిస్తున్నా నన్నారు.

శ్రీ పి. గగిరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ రామచంద్రరావు అన్నాజి ఎన్నికైనారు.

కర్నూలు

కర్నూలు జిల్లా పరిషత్ అధ్యక్షుడుగా శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శ్రీ బి. ఎన్. రామకృష్ణారెడ్డి ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీ బి.వి. శేషాద్రి, శ్రీ సి.పి. తిమ్మారెడ్డి శ్రీ హుస్సేనప్ప, శ్రీ గోవిందదాస్, శ్రీమతి పి. వసుంధరాదేవి, శ్రీమతి పి.రామానుజమ్మ కోఆప్టెడ్ సభ్యులుగా ఎన్నికైనారు.

నిన్న ముఖ్యమంత్రి : నేడు పెన్షన్‌దారుడు

తిరువేంద్రం, సెప్టెంబర్ 11—

కేరళ ముఖ్యమంత్రి పదవినుంచి వైదొలగిన శ్రీ ఆర్. శంకర్ పెన్షన్ దారుల జాబితాలో చేరారు.

పెన్షన్ దారుల సమావేశంలో శ్రీ శంకర్ నిన్న ప్రసంగిస్తూ ఈ సభకు అధ్యక్షత వహించవలసిందిగా కోరినప్పుడు అందుకు తగిన యోగ్యత తనకు వున్నదా అని సందేహం కలిగినదని అన్నారు.

అయితే ఇప్పుడు అవసరమైన యోగ్యత తనకు లభించినదని. అందువల్ల సభలో ప్రసంగించవచ్చునని ఆయన చెప్పారు.

తాను పదవినుంచి వైదొలగి, పెన్షన్‌దారుల జాబితాలో చేరిపోయానని ఆయన పేర్కొన్నారు.

ఒరిస్సా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం

శ్రీ మిత్రా రాజీనామాను ఆమోదించాలని నిర్ణయం

భువనేశ్వర్, సెప్టెంబర్ 10—ఒరిస్సా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నేటి ఉదయం యిక్కడ సమావేశమై పార్టీ నాయకత్వానికి శ్రీ బిరేన్ మిత్రా రాజీనామాను ఆమోదించాలని నిర్ణయించింది.

అయితే శ్రీ మిత్రా స్థానంలో కొత్తనాయకుని ఎన్నిక జరిగిన తర్వాత ఈ రాజీనామాను లాంఛనప్రాయంగా ఆమోదించాలని పార్టీ నిర్ణయించింది.

కొత్త నాయకుని ఎన్నిక కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం ఆమోదిస్తే సెప్టెంబరు 18 వ తేదీన జరపాలని పార్టీ తాత్కాలికంగా నిర్ణయించింది.

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, సెప్టెంబర్ 10—

ఓపెనింగ్	31.80
క్లోజింగ్	31.78

డబ్బుకోసమే సన్యాల్ హత్య జరిగినట్టు పోలీసుల అనుమానం

అరెస్టయినవ్యక్తిచే ముఖ్యవిషయాల వెల్లడి

పొలిసిటర్ - జనరల్ పత్రాలన్ని భద్రంగావున్నవట

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11—

కరెన్సీ నోట్లను దొంగిలించడం కోసమే పొలిసిటర్ జనరల్ సన్యాల్ హత్య జరిగినట్టు తాము అనుమానిస్తున్నామని పోలీసులు తెలియజేశారు.

శ్రీ సన్యాల్ చర్యాస్థ జరుపుతున్న వివిధ శేనుల పత్రాలు భద్రంగానే వున్నాయి.

మరొక వ్యక్తి అరెస్టు

శ్రీ సన్యాల్ హత్యతో సంబంధంవున్నట్టు అరోపించబడుతున్న ఒక వ్యక్తి నిన్న రాత్రి హోం మంత్రి శ్రీ జి.ఎల్. నందాకు తప్పక రానుగా దొంగిపోయాడు.

హోంమంత్రి వెంటనే పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను పిలిపించి అన్యత్రా అయనకు అప్పగించారు.

శ్రీ హెచ్. ఎన్. సన్యాల్ హత్యకు కారణాలను పోలీసులు కనుగొన్నట్టు పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎం. పి. సింగ్ నేడిక్కడ చెప్పారు.

నిన్న పోలీసులచే అరెస్టు చేయబడిన హరి (సన్యాల్ సేవకుడు) ఈ శేనుకు సంబంధించిన కొన్ని "ముఖ్యమైనవిషయాలు" వెల్లడించినని అయన అన్నారు.

ఈ హత్యతో సంబంధంవున్న ఇతరులను గుర్తించే విషయమై హరి పోలీసులకు కొన్ని గుర్తులు చెప్పాడని కూడా అయన తెలిపారు.

అల్మారాలో దాచిన కరెన్సీనోట్లకోసమే ఈ హత్య జరిగినట్టు శ్రీ సింగ్ చెప్పారు.

న్యాయ మంత్రిత్వశాఖ అధికారులు తగు దర్యాప్తు జరిపి శ్రీ సన్యాల్ పరిశీలిస్తున్న పత్రాలన్ని భద్రంగా వున్నట్టు ప్రకటించారు.

శ్రీ సన్యాల్ గృహంనుంచి ఏమీ దొంగిలించబడలేదని శ్రీ సింగ్ తెలిపారు.

తాను ఇంటి వెనుక ద్వారం తెరచి దుండగులను లోపలికి తీసుకొనివచ్చినట్టు హరి అంగీకరించాడని పోలీసులు చెప్పారు.

అరెస్టయిన రెండవ వ్యక్తి గత 10 రోజులుగా శ్రీ సన్యాల్ నౌకర్ల గృహాలలో వుండున్నాడని పోలీసులు చెప్పారు.

శ్రీ సన్యాల్‌హత్య నాటిరాత్రి అతడు మాయమైనాడు. ఆ వ్యక్తికోసం అతని స్వగ్రామం (ఉత్తర ప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో వున్నది)పై పోలీసులు దాడిచేశారు.

హోం మంత్రి శ్రీ నందాకు లొంగిపోయిన వ్యక్తిని అరెస్టు చేయడానికి వెళ్ళిన డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ సింగ్ విలేకరులతో మాట్లాడుతూ నిందితుడు తనకు తానుగా హోం మంత్రిని కలసుకొనలేదని. అతనితోపాటు వున్న ఒక గ్రామీణుడు వచ్చి ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తాను వింటినని కలుసుకొన్నానని చెప్పాడని తెలియజేశారు.

హైదరాబాద్‌లో బస్సు ప్రమాదం

ఒకని దుర్మరణం : రెండుకార్లు దెబ్బతిన్న వైనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 11— ఇక్కడి బషీర్‌బాగ్‌లో నిన్న జరిగిన బస్సుప్రమాదంలో (డబుల్‌డెకర్ బస్సు) ఒక బండివాడు మరణించాడు. ఒకరిక్షా, రెండుకార్లు, అరడజను సైకిళ్ళు దెబ్బతిన్నవి.

సికిందరాబాద్ నుంచి వస్తున్న ఆర్.టి.సి. డబుల్ డెకర్ బస్సు బోడాయిగుడ్డల బండిని ఢీకొనగా బస్సుకు ముందున్న పైర్లలో ఒకటి బద్దలైనది. బండిని లాగుకొనిపోతున్న నత్తెన్న అనే వ్యక్తి తీవ్రంగా గాయపడినందువల్ల చికిత్సనిమిత్తం ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చారు.

ఈబస్సు రోడ్డు ప్రక్కనేవున్న సైకిళ్ళను, రెండు కార్లనుకూడా ఢీకొని 88 గజాలదూరం వెళ్ళి ఆగిపోయింది. ఈ సంఘటనలో సైకిల్ రిక్షా బాగా దెబ్బతిన్నది. రెండు కార్లుకూడా స్వల్పంగా దెబ్బతిన్నవి.

గుంటూరులో ఎ. ఐ. సి. సి. సమావేశం

ఏర్పాట్లను గురించి జిల్లా కాంగ్రెస్ కమిటీ పరిశీలన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, సెప్టెంబర్ 11—గుంటూరు జిల్లా కాంగ్రెసు కమిటీ నిన్న సాయంత్రం ఇక్కడ అధ్యక్షుడు శ్రీ రాంజా నారపరెడ్డి అధ్యక్షతన సమావేశమై జిల్లాలో ఆహార పరిస్థితిని గురించి చర్చించినది.

ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్నట్టుగా జిల్లాలో ఆహార పరిస్థితి ఆందోళన కరంగాలేదని ఆ కమిటీ అభిప్రాయపడింది. జిల్లానుంచి ఇతర ప్రాంతాలకు ఆహార పదార్థాలను ఎగుమతి చేయడానికి ముందు జిల్లాలో పరిస్థితిని దృష్టిలో పుంచుకొనాలని వారు కోరారు.

జిల్లాలో ఎరువుల పంపకం సరిగా లేదని, అందువల్ల జిల్లా మార్కెటింగ్ సొసైటీని రద్దుచేసి కొత్త బోర్డును ఎన్నుకొనాలని వారు ఒక తీర్మానంలో కోరారు.

ఎ. ఐ. సి. సి. సమావేశం ఏర్పాట్లు

నవంబర్ నెలలో ఎ. ఐ. సి. సి. సమావేశం ఇక్కడ జరుగుతున్న దృష్ట్యా స్వాతంత్ర్యానంతరం గుంటూరు జిల్లా చరిత్రను, శ్రీ బ్రహ్మానందరెడ్డి జీవితచరిత్రను వివరించే రెండు సావనీర్‌లను విడివిడిగా ప్రచురించాలని నిర్ణయిస్తూ, ఇందులోపం శ్రీ చేబ్రోలు హనుమయ్య, శ్రీ బి. వి. పున్నయ్యశాస్త్రి కన్వీనర్లుగా ఒక ఉప సంఘాన్ని ఏర్పాటుచేశారు.

ఎ. ఐ. సి. సి. సమావేశాల కాలంలో అయిదువందలమంది వలంటీర్లను నియమించాలనికూడా వారు నిర్ణయించారు.

ఎ. ఐ. సి. సి. సమావేశాల నిర్వహణకు ఈ క్రింది పద్ధతులద్వారా సొమ్ము సేకరించాలని ఈ కమిటీ నిర్ణయించింది.

మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల నుంచి 15 రూపాయలు పొవ్వున, డి. సి. సి. సభ్యుల ఒక్కొక్కరి నుంచి 50 రూపాయలు, మున్సిపల్ కౌన్సిలర్స్ ఒక్కొక్కరి నుంచి 50 రూపాయలు, సి. సి. సభ్యుల ఒక్కొక్కరి నుంచి వంద రూపాయలు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, పార్లమెంట్ సభ్యుల నుంచి ఒక్కొక్క నెల జీతం. సమితి అధ్యక్షుల నుంచి 250 రూపాయలు పొవ్వున వసూలు చేయాలి.

అంతేగాకుండా సమితి అధ్యక్షులు ఒక్కొక్కరు ఆహ్వాన సంఘంలో మన్నురు సభ్యులను చేర్చించవలసి ఉంటుంది.

జిల్లా కాంగ్రెస్ కార్యాలయాన్ని తెనాలి నుంచి ఇక్కడకు మార్చారు. గుంటూరు జిల్లాను 30 సి. సి. సి. నియోజక వర్గాలుగా విభజించారు.

స్వామి కేశవయ్యజీ కొత్తగూడెం రాక

కొత్తగూడెం, సెప్టెంబర్ 11—మద్రాస్ మెనాయోగర్ వాస్తవ్యులు స్వామికేశవయ్యజీ గత మేదీన తేదీన ఇక్కడ కాలరీస్ అసీమియల్స్ క్లబ్ అవరణలో శ్రీ సాయిబాబా సందేశం గురించి మహోపన్యాసం చేశారు.

సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ శ్రీ ఎన్. కె. నర్సుండ్‌కర్ అధ్యక్షత వహించారు.

అంతకుముందు శ్రీ ఎం. ఎస్. కోదేశ్వరరావు (పికింగరాజ్ మహబూబ్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్) శ్రీ కేశవయ్యజీని పరిచయం చేశారు. పౌరుల తరపున శ్రీ ఎం. రమణాథ్ స్వాగతవచనం సమర్పించారు. శ్రీ నర్సుండ్‌కర్ స్వామీజీకి కృతజ్ఞత తెలిపారు. శ్రీ ఎం. శ్యామమోహన్ వందన సమర్పణ చేశారు.

"ఉర్దూ భాషా వ్యాప్తికి కృషి చేయాలి"

ఖమ్మం సభలో మంత్రి శ్రీ అలీఖాన్ విజ్ఞప్తి

ఖమ్మం సెప్టెంబర్ 11 — ఖమ్మంలో అంజుమన్ తరఖ్కీ ఉర్దూ శాఖకు ఇటీవల రాష్ట్ర హోంమంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ ప్రారంభోత్సవం చేశారు.

ఉర్దూ భాషకు విస్తృతమైన పరిగణ మున్నదనీ రాష్ట్రంలో అధిక సంఖ్యాకులు ఈ భాషను మాట్లాడేవారు వున్నారనీ, చారిత్రకంగా, వ్యావహారికంగా ఈ భాషా వ్యాప్తితోటి ఉన్నత ప్రమాణాలు కలిగి వున్నదనీ, ఉర్దూ భాషా ఉమ్మడివారి వ్యక్తికి దక్షిణాదిలో ఈ వాఙ్మయ వికాసానికి పెద్దపు కృషి జరగవలసివున్నదనీ, ఇందుకు భాషాభిమానులు యత్నించాలని మంత్రి కోరారు.

కాసర మండలి సభ్యులు శ్రీ హీరాలాల్ మోరియా, కవివాణి మూర్తి, కొలిపాక కిషన్ రావు, మొహమ్మద్ ఇస్మాయిల్, యస్. విశ్వనాథం ప్రభృతులు ప్రసంగించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ నీలం సిద్దారెడ్డి ప్రసంగిస్తూ అనేక ఉత్తమ సంస్కృతీ సభ్యతలను దర్శించుకొన్న అతి ప్రాచీనమైన భాష ఉర్దూ అనీ, హిందూ మహమ్మదీయుల చిరస్థాయిత ఇది ఎంతో దోహదం చేసిందనీ అన్నారు.

రాత్రి మంత్రి శ్రీ అహ్మద్ అలీఖాన్ అధ్యక్షతన కవి సమ్మేళనం జరిగింది.

ప్రఖ్యాత ఉర్దూకవి శ్రీ కౌకర నవీద్, తాలిబ్ రడౌనీ, అసద్ అన్సారీ, బాఖర్ మొహియుద్దీన్ మహకర్, మొహిన్ ఖాన్ దుర్వేషీ, సికిందర్ మొహనీ, కవి రాజ మూర్తి, మోరియా, సయ్యద్ అలీ అక్బర్, అలావుద్దీన్ సయీద్, మహబూబ్ అలీ బిస్మిల్, అబ్దుల్ జబ్బార్ నూర్, యూసఫ్ సాహర్ మున్నగు స్థానిక కవులు పాల్గొన్నారు.

కార్యదర్శి శ్రీ షేఖ్ అహ్మద్ షేల్ కృతజ్ఞత తెలిపారు.

శ్రీ కౌకర్ నవీద్ ఉర్దూకవిత, కవిరాజ మూర్తి తెలుగు కవిత భోధయమానంగా సభికులను రంజింపజేసింది.

అహార కమిటీ స్థాపన

ఖమ్మం పట్టణ అహార కమిటీని ఒక సదస్సులో జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. అసదుల్లా నయీద్ ఏర్పాటు చేశారు.

వైర్మన్ సబ్ కలెక్టర్. ఖమ్మం సభ్యులు: శ్రీయుతులు హీరాలాల్ మోరియా, డాక్టర్ జి. ఉపేంద్రరావు, కె. కోటయ్య, రాంకిషన్, గెల్లా కేశవరావు, సికందర్ మొహమ్మద్, కోనా పట్టాభిరామయ్యగారలు. వీరికి కార్యదర్శిగా తాలూకా సప్లయి ఆఫీసర్ వుంటారు.

సమాజాభ్యున్నతిలో స్త్రీవిద్య ప్రాముఖ్యం

పెద్దాపురం ఆర్యవైశ్య సంఘం వార్షికోత్సవంలో వివరణ

పెద్దాపురం, సెప్టెంబర్ 11—స్థానిక ఆర్యవైశ్య సేవా సంఘం 13 వ వార్షికోత్సవం గత మేదీన తేదీన ఇక్కడ ఆర్యవైశ్య సత్రంలో జరిగింది. రాజమండ్రి జిల్లా అడిషనల్ జడ్జి శ్రీ మూర్తి సత్యనారాయణ సభికు అధ్యక్షత వహిస్తూ, మానవుడు లోకం పోకడలకు అనుగుణమైన ఉన్నతస్థితిని గౌరవవలసిందిగా వైశ్యులను కోరారు. శ్రీ విద్యవైనే సమాజాభ్యుదయం ఆధారపడివున్నదని. అందుచేత శ్రీ విద్యకు ఈ కాలంలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉన్నదని అన్నారు. వైశ్య బాల బాలికల విద్యా సౌకర్యాలకోసం పెద్దాపురం పంట పట్టణాలలో వైశ్య వసతిగృహాలు నెలకొల్పవలసిందని, ఇకనైనా ఇందుకు ముందుకు రావాలని వైశ్య వ్యాపార ప్రముఖులకు శ్రీ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

రాజమండ్రి శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘం కార్యదర్శి శ్రీ మండవిల్లి అరవిందం, పెద్దాపురంలోని హైవేస్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ కె. వి. రంగారావు ఉపన్యసించారు.

శ్రీ పుల్లి అప్పలనరసయ్య తాము చేపట్టిన కతకంనుంచి హిందీలోకి అనువాదం చేసిన పద్యాలను మధురంగా గానంచేశారు.

ఈ సందర్భంగా స్థానిక వైశ్య సేవా సంఘం శ్రీ అప్పలనరసయ్యను అర్థనూటపద హారతితో సన్మానించారు. పెద్దాపురం ఆర్యవైశ్య సేవా సంఘ కార్యదర్శి శ్రీ తాళ్ళూరి సూర్యనారాయణమూర్తి స్వాగతం చెప్పారు.

అంతకుముందు పోటీలలో నెగ్గిన బాల బాలికలకు రాజమండ్రి హోల్‌సేల్ గిల్టల వర్తక సంఘాధ్యక్షుడు శ్రీ తటవర్తి వెంకటస్వామి బహుమతులను పంచిపెట్టారు. నాటక ప్రదర్శన జరిగింది.

కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి సెప్టెంబర్ 10 వ తేదీన మాట్లాడుతూ, సోషలిస్టు సమాజ సంస్థాపన లక్ష్యంగా గల శ్రేయోరాజ్యంలో ప్రతివారికి విద్య, గృహ, ఇల్లు వుండేట్టు చూడడం అత్యవసరమని చెప్పినట్టు తిరువేంద్రం వార్త.

దేశంలో కుష్ఠువ్యాధి నివారణ

సాధ్యమేనని విజయనగరం సభలో వివరణ

విజయనగరం, సెప్టెంబరు 11— ఇండియాలో 3½ లక్షల మంది కుష్ఠురోగులు వున్నారని, అందులో నగంమంది మద్రాసు,ఆంధ్ర రాష్ట్రాలలో వున్నారని, దేశం ఎదుర్కొంటున్న సమస్యలలో ఇదొకటని ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన కుష్ఠువ్యాధి నిపుణుడు డాక్టర్ జె. కేడా మొన్న ఇక్కడ అన్నారు. స్థానిక రోటరీ క్లబ్ వారు గత మీడవ తేదీన రాత్రి ఏర్పాటు చేసిన విందులో డాక్టర్ కేడా ప్రసంగిస్తూ ఇండియాలో కుష్ఠు వ్యాధి సమస్య గురించి ప్రసంగించారు. కుష్ఠు దీర

కృష్ణలంక గృహదహనాల కేసు:

ముద్దాయిల తరఫున ముగ్గురుసాక్షుల విచారణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, సెప్టెంబర్ 10 —విజయవాడలోని కృష్ణలంక గృహదహన కేసు అసిస్టెంట్ సెషన్స్ జడ్జీ శ్రీ సి. వి. అవధాని ముందు నేడు తిరిగి విచారణకు వచ్చినది. ముద్దాయిల తరఫున సాక్షి మహమ్మద్ గౌసును పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ కె. వి. రాఘవయ్య క్రాస్‌పరీక్ష చేశారు.

క్రాసు పరీక్ష

"నేను ఇల్లు కట్టుకొన్నాను. అమీనాబీ ఇంటినుంచి కట్ట 30 గజముల దూరం వున్నది. అమీనాబీ ఇంటినుంచి కట్టకు వెళ్ళవలెనంటే అదంసాహెబ్ గారి ఇంటినుంచి తూర్పుకు వచ్చి గడ్డె సుబ్బారావు యింటికి ఉత్తరంగా వెళ్ళాలి. అదంసాహెబ్ గారింటినుంచి తూర్పుగా వెళ్ళితే 50 గజములలో ట్రంకు రోడ్డు వస్తుంది. అదంసాహెబ్ ఇంటికి కమ్ముల రామారావు ఇంటి మధ్యనున్న స్థలం గుండా 50 గజములు తూర్పు కెళ్ళి ఉత్తరంగా 40 గజములు వెళ్ళితే కట్ట వస్తుంది. అమీనాబీ ఇంటికి పడమరగా వున్న కట్టకు దారిలేదు. మహంకాళి చిన వెంకయ్య ఇంటి ముందు నుంచి సరాసరి కాలిబాట వున్నది. అ దారి శిష్టా లక్ష్మీపతిశాస్త్రి ఇంటి ప్రక్క నుంచి వెళ్ళదు. ఆయన చెల్లెలు గారి ఇంటి ప్రక్కనుంచి వెడుతుంది. వెంకయ్య ఇంటి నుంచి పడమరగా 30 గజములు దూరం వుంటుంది. అమీనాబీ ఇంటిమంచి మహంకాళి చిన వెంకయ్య యింటి మీదుగా కట్టకు వెళ్ళడానికి మహంకాళి వెంకన్న యింటిముందు దడి వున్నది. ఆ దడి రెండు అడుగుల మట్టిగోడమీద కట్టారు. ఆ దడి లేకపోతే వేరే అడ్డులేదు. అ దడి అరు గజములు పొడవు వుంటుంది. అదంసాహెబ్ యింటి వెనుక వున్న పంపుకు మహంకాళి చిన వెంకయ్య నీటికి రాడు. మహంకాళి చిన వెంకయ్యగారికి వేరే పంపులేదు.

"నేను అమీనాబీ యింటికి ఎప్పుడువెళ్ళను. అమీనాబీ యింటి ముందుకు తరచుగా వెళ్తుంటాను. అదంసాహెబ్ మా బాబాయి గనుక వెళ్తుంటాను. అమీనాబీ యింటి ముందు స్థలం అదంసాహెబ్‌గారికి ఇంటి వెనుక స్థలం. ఎప్పుడైనా కాళ్ళుచేతులు కడుగుకొనుటకు అదంసాహెబ్‌గారి పంపునీరు వాడతాను. అదంసాహెబ్‌గారింట్లో పండగలకు భోజనం చేస్తుంటాను. సంవత్సరమునకు రెండుసార్లు భోజనము చేస్తాను. దహనమునకు ముందు 7 నెలల క్రిందట భోజనముకు వెళ్ళాను. అమీనాబీను ఈ నేరానికి ముందు చూడలేదు. అమీనాబీ ఇంటికి పడమరగావున్న కట్టకు నేను ఎప్పుడు వెళ్ళలేదు.

"అదంసాహెబ్ ఇల్లు నిర్మించుకొనుమారు 7 సంవత్సరాలైనది. నేను ఇల్లు కట్టకొని 11 సంవత్సరములు. జహరాబీ ఇంటికి నేను ఎప్పుడు వెళ్ళలేదు. అలీమాబీ ఇంటికి వెళ్ళాను. అదంసాహెబ్ ఇంటి ముందు ఉత్తరాన్నున్నది దక్షిణమునకు సరాసరి వసారా వున్నది. అలీమాబీ వున్న వసారాకు గోడలు కట్టి మూసివేయబడలేదు. అలీమాబీ యింటి పొడవు రెండున్నర గజములు. వెడల్పు 2 గజములు, సుమారుగా చెబుతున్నాను. నేను కమ్యూనిస్టు పార్టీగాని, ఏ పార్టీకి అభిమానినికాను. పార్టీ ఉరేగింపులకు నేను వెళ్ళను.

"బందరు లాకులవద్ద నున్న కమ్యూనిస్టు పార్టీ ఆఫీసు డ్రైవరు పేటలో వుంది. రజాక్ కాఫీ హోటలు సుందరయ్య చౌకులో వున్నది. అది భాస్కరరావుపేటకాదు. భ్రమరాంబపురంలో వున్నది. భ్రమరాంబపురం ట్రంకు రోడ్డుకు తూర్పు వున్నది. ట్రంకు రోడ్డుకు పడమరగా వున్నది. భాస్కరరావుపేట, పడమర, ఉత్తరములలో సుందరయ్య చౌకు వున్నది. కాళీకాగుడి భాస్కరరావుపేటలో వున్నది. భ్రమరాంబపురంలో మూడు కిమ్యూనిస్టు పార్టీ కార్యాలయాలు లేవన్నది నిజం కాదు. మూడు కమ్యూనిస్టు పార్టీ ఆఫీసులు భ్రమరాంబపురంలోనే వున్నవి. డ్రైవర్ పేటకు పడమరగా భ్రమరాంబపురంవుంది.

"ముద్దాయిలు ముగ్గురితో నాకు పరిచయం లేదు. మనుష్యులను ఎరుగున్నాను. వెంకటరత్నం కమ్యూనిస్టు పార్టీకి చెందినవాడు. తతిమావారి సంగతి నాకు తెలియదు. ఇళ్ళు కలేముందు నా ఇంటి దగ్గర జాగ్రత్త పడలేదు. అదంసాహెబ్ ఇంటిముందు జాగ్రత్త సడ్డాను. అదంసాహెబ్ ఇంటికి తూర్పుగా మా యిల్లు వున్నది. అదంసాహెబ్ ఇల్లు దహనమైన 2-3 నిమిషములకు నాయిల్లు అంటుకున్నది. అదంసాహెబ్‌గారి ఇంట్లోనుంచి మంటరాగానే మాఇంటిలోకి వెళ్ళి పిల్లలను తీసుకొని మాఇంటికి ఉత్తరముగా వున్న కట్టమీదకు వెళ్ళాను. అదంసాహెబ్ గారిట్లో నేను ఏమి జాగ్రత్త చేయలేదు. అదం ఇంటిలో మంటరాగానే రోడ్డుమీదకు వచ్చి మళ్ళీ మాఇంట్లోకి వెళ్ళాను. 9 వ తేదీ రాత్రి 9 గంటల మంచి ఇళ్ల తగులబడతారు అని వదంతి విన్నాను. అదంసాహెబ్ ఇంటిముందు ఉదయం 9గంటలకు పోలీసులుగాక 25మంది వున్నారు. ఇళ్ల కాలతున్న సమయంలో పోలీసులుగాక 40 మంది వచ్చారు. ఇళ్ల కాలకముందు ఎవరూ రాలేదు.

"ఇల్లు కాలుతున్నప్పుడు నేను ఆదుర్దాలో వున్నాను. అందుచేత ఈ 40 మంది ఎవరయినది నేను చూడలేదు.

"ఇళ్ల ఏ విధంగా అంటుకున్నది తనిఖీచేసే అవకాశం నీకు లేదా:."

"అవును. నాకు అవకాశం లేదు."

"ఎనిమిది నెలల పూర్వం తర్వాత కూడా ఆ దడిని నేను చూశాను. ఇళ్ల తగులబడడానికి నాలుగు రోజుల ముందు వెళ్లాను. నేను పంపు దగ్గరకు వెళ్లాను.

"నీ ఇంటి గుమ్మం నుంచి అమీనాబీ యింటికి దూరం ఎంత:"

"పది గజాలు."

"నీవు కమ్యూనిస్టు పార్టీ అభిమానివి. ముద్దాయిలు కమ్యూనిస్టులు అందుచేత కొన్ని అబద్ధాలు చెప్పావు?"

"నేను కమ్యూనిస్టు అభిమానిని కాదు."

అబ్దుల్ గఫార్ సాక్ష్యం

ముద్దాయిల తరఫున శ్రీ పిన్నమనేని లింగయ్య చౌదరి ముద్దాయిల తరఫున సాక్షి శ్రీ గఫూరును ప్రశ్నలు వేశారు.

"నేను తాపీమేస్త్రీని. కాంట్రాక్టు లేబర్ చేస్తాను. నేను అదం సాహెబ్ ఇంటివెనుక రెండవ ఇంటిలో వుంటున్నాను. గృహదహనాల సమయంలో నేను అరు మాసాలనుంచి అక్కడ వుంటున్నాను. నా ఇంటికి ముందు అదం సాహెబ్ ఇల్లు వుంది. అదంసాహెబ్ ఇంటిలో మూడుభాగాలు వున్నవి. దక్షిణ ప్రక్కభాగంలో అదంసాహెబ్, ఆయన భార్య పతిమాబీ, ఉత్తరప్రక్కన జహరాబీ (అదంసాహెబ్ పినతల్లి) మూడవ భాగంలో అదం సాహెబ్ మొదటి భార్య వుంటుంది. ఆమెపేరు జ్ఞాపకం లేదు. మూడవ భాగంలో పడమర ప్రక్క అమీనాబీ వుంటుంది. మా ఇంటికి దక్షిణం కమ్ముల రామారావు ఇల్లు. కమ్ముల రామారావు ఇంటికి అదంఇంటికి మధ్యదడివున్నది. దడికి అదం సాహెబ్ గోడకు మధ్య రెండు అడుగులు, లేదా గజం వుంటుంది. అదం ఇంటి చూరు అర్ధగజం వుంటుంది. కమ్ముల రామారావుఇంటిప్రక్కలక్ష్మీపతిశాస్త్రిఇల్లువుంది. శాస్త్రి ఇంటినుంచి తూర్పువైపుకు రావడానికి ఏమి వారి లేదు. లక్ష్మీపతిశాస్త్రి ఇంటి నుంచి అమీనాబీ ఇంటిని చూడడం సాధ్యం కాదు.

"అమీనాబీ ఇంటికి మూడు గజాలలో పంపువుంది. నేను, అదం వుంటున్న ఇంటికి మధ్య మూడు గజాలు వుంటుంది. అమీనాబీ ఇంటిముందు వున్న పంపును మేము అంతా వాడుతాం. మా పంపు ఈ అరునెలల మధ్య ఎప్పుడు చెడలేదు. లక్ష్మీపతి శాస్త్రి పంపు నుంచి మేముగాని, అదం ఇంటిలోని వారుగాని నీరు ఎప్పుడూతేసేవారు. అమీనాబీ పెనిమిటి కాఫీ పని చేస్తాడు. ఆమెను నేను రోజూ చూస్తుంటాను. అదం సాహెబ్ ఇంటికి అమీనాబీ వచ్చి నాలుగు మాసాలయినది. నేను అక్కడికి వచ్చి అరు నెలలయింది. అంతకు పూర్వం మహంకాళి వెంకన్న ఇంటిలో రెండు సంవత్సరాల నుంచి వుంటుంది. నేను ఇంతకు పూర్వం ఇప్పుడు వుంటున్న ఇంటికి 50 గజాల దూరంలో నా అన్నగారి ఇంటిలో వుండేవాడిని. 1962 ఎన్నికలప్పుడు నేను ఆ పేటలోనే వున్నాను. ఆమె కమ్యూనిస్టు పార్టీలో తిరిగేదికాదు. కమ్యూనిస్టుపార్టీకి ఓటు వేయమని ఇతరులను అమీనాబీ అడగలేదు. 62 ఎన్నికలలో చలసాని వెంకటరత్నం వార్డులో పోటీ చేశాడు. ఆ ఎన్నికలలో వెంకటరత్నం తరఫున అమీనాబీ పనిచేయలేదు.

"మే దినోత్సవం, జెండా ఎగురవేత మున్నగునవి జరుగలేదు. అమీనాబీ రెండు శేర్ల బియ్యంతో అట్లుపోసి అమ్ముకుంటుంది. దానివల్ల రెండు, మూడు రూపాయలు వస్తాయి. దొబీపేటలో ఆమె ముఖ్యంగా అట్లు అమ్ముకుంటుంది. అమీనాబీ చిన్న పిల్లలకు అట్లు దాదాపు నాలుగు అణాలు, లేదా ఎనిమిది అణాలు అమ్ముతుంది. ఆమె ఇంటికి అట్లు తినడానికి హోటల్‌లోకి వచ్చినట్టు ఎప్పుడు ఎవరురారు. అమీనాబీ ఇంటికి సైకిల్‌మీద రావడానికి అవకాశంలేదు. కొత్తవారు ఎవరు అక్కడికి రావడానికి అవకాశం లేదు. రావాలనుకుంటే కమ్ముల రామారావు ఇంటి దక్షిణ ప్రక్కగా చూడక్రిందగా ఒక్కరే వెళ్ళారి. అదారిని ఎప్పుడుబడితే అప్పుడు వెళ్ళవచ్చు. అదారిని వీలులేదు. గోషా శ్రీలు వున్నారు.

"నేను నాల్గవ తేదీ (జూన్) నుంచి ఇంటివద్ద వుంటున్నాను. పదవతేదీన కూడా ఇంటివద్ద వున్నాను. అమీనాబీ పెనిమిటి పదవతేదీన ఇంటివద్దనే వున్నాడు.

"అమీనాబీ ఇంటిలో పెనిమిటి, మూడుటు కూతురు, కొడుకు వుంటున్నారు. నేను రజాక్‌ను ఎరుగుదును. రజాక్ లారీ డ్రైవర్. కాఫీ హోటల్ వుంది. సైకిల్ షాపు కూడా వుంది. సుందరయ్య చౌకికి దక్షిణంగా రజాక్ సైకిల్‌షాపు, కాఫీహోటల్ వున్నవి. (రజాక్ మూడవ ముద్దాయి)

"ముద్దాయిలు ముగ్గురూ ఎప్పుడూ అమీనాబీ ఇంటికి కలసివచ్చినగాని. వేరువేరుగాని వచ్చి అట్లు తినడం నేను చూడలేదు."

"పదవ తేదీన ఇళ్ళు తగులబడినప్పుడు ఇంటివద్దనే వున్నాను. నేను, నా భార్య, ఇద్దరు పిల్లలు. మహబూబీ నా భార్య పేరు. తొమ్మిదవ తేదీ రాత్రి ఇళ్ళు తగులబడతాయని పుకారు వుంది.

"పదవ తేదీ ఉదయం తొమ్మిది గంటలు, 9-15 గంటలకు ఒకటవ ముద్దాయి, సబ్ ఇన్‌స్పెక్టర్ రాయన్న, కానిస్టేబుల్స్ పదిమంది అదంవుండే ఇంటికి తూర్పునవున్న రహదారిన వెడుతూ చలసాని వెంకటరత్నం లౌడ్ స్పీకర్లద్వారా ఇళ్ల ఖాళీ చేయవద్దు భయపడవద్దు. పోలీసు బందోబస్తు చేస్తున్నాం అని చెబుతున్నారు. ఇది విని నేను బయటికి వచ్చాను. ఆడవాళ్లు కూడా బయటికి వచ్చారు. అమీనాబీ, నాభార్య అదం భార్యలు కమ్ముల రామారావు ఇంటిలోనివారు బయటకి వచ్చారు. నేను ఇంటికి వెళ్ళిన పది నిముషములకు ఇళ్ల తగులబడుతున్నవని పరుగెత్తుకుంటూ వస్తున్నారు. నేను బయటకు వచ్చాను. అప్పుడు మాఅమ్మాయి నిద్రపోతోంది. నేను రోడ్డుమీదకు వచ్చేటప్పటికి మాఇల్లు అంటుకుంది. అప్పుడు అమీనాబీ భర్త ఉత్తరంవైపు నుంచి వచ్చారు. అతడు వాత పోలీసులు వచ్చారు.

జూన్ 10వ తేదీ ఉదయం 9 గంటలకు వెంకటరత్నం, సబ్‌ఇన్‌స్పెక్టర్ రాయన్న, మరికొంతమంది పోలీసులు అదంసాహెబ్ ఇంటికివచ్చి ప్రక్కగావున్న రోడ్డుమీదకు వెళ్ళడం చూశాను. పోలీసు బందోబస్తు జరిగినది. ఇళ్ళు ఖాళీచేయవలదని వెంకటరత్నం చెప్పడం విన్నాను.

"అమీనాబీ, ఆమె భర్త సాయంకాలం అరు గంటల వరకు కట్టమీదనే వున్నారు. ఇళ్ల తగులబడిన తరవాత సాయంత్రం ఐదు గంటలకు సబ్‌యిన్‌స్పెక్టరు రాయన్న సి. ఐ. డి. యిన్‌స్పెక్టరు వచ్చారు. నాలుగు గంటలకు జిల్లా కలెక్టరు సబ్ కలెక్టరు, శ్రీ జి. ఎస్. రాజు, డాక్టర్ చలపతిరావు, శ్రీ ఉగాది రావు, శ్రీ బాలిరెడ్డిగారు వచ్చారు. ఇళ్ల ఎలా తగులబడినాయని అడిగారు.

"జూన్ 11 వ తేదీన జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వచ్చి ఇళ్ల ఎలా తగులబడ్డాయని అడిగారు. ఉగాదిరావు, జి ఎస్. రాజు, బాలిరెడ్డి, ఖుద్దుస్. శిష్టా లక్ష్మీపతిశాస్త్రిగార్లు జిల్లా పోలీసు సూపరింటెండెంటుగారితోపాటు వచ్చారు. మా యిళ్ళు చుట్టు ప్రక్కల వారిని, మా ఆడవారిని విచారించారు.

